ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003

ఉదయం ★ ★ Regd A-394

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజువల్ 99 అం॥ వరకు		
కంటాక్టు	కాలం అం, కి	4-00
(100 అం, 12 నెలలు	,,	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110036

అంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు 28-00	రు 23-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు 12-00
మూడు నెలలకు	రు 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

సంపుటి: 1 సంచిక: 133 :: సికిందరాబాద్, 13-2-1961 సోమవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

సవ్యంగా కాంగో సమస్య పరిష్కారం కాకపోతే రక్తపాతం తప్పదు

అగ్ర రాజ్యాలకు ప్రధాని నెహ్రూ హెచ్చరిక

:(0):

పూర్వ ప్రాబల్య సాధనకై బెల్జియం ప్రయత్నిస్తున్నదని నిశిత విమర్శ

జలంధర్, ఫిబ్రవరి 12

కాంగో సమస్యను సక్రమంగా పరిష్కరించకపోతే అది అత్యంతతీవ్రమైన రక్తపాతానికి దారితీయవచ్చని ప్రధాని నెహ్రూ నేడిక్కడ హెచ్చరించారు.

సుమారు 2 లక్షలమంది ప్రజలు హాజరైన ఒక బహిరంగసభలో ఆయన నేడు ప్రసంగిస్తూ పై హెచ్చరికను చేశారు

ఆఫ్రికాను అణగదొక్కాలని ప్రయత్నిస్తున్నకొన్ని దేశాలకు కొన్ని అగ్రరాజ్యాలుకూడా మద్దతునివ్వడం అత్యంత శోచనీయమని ఆయన విమర్శించారు.

బెల్జియం పేరును ప్రత్యక్షంగా ప్రస్తావించక పోయినా కొందరు తెరవెనుక ఉండి కాంగోలోని వివిధ వర్గాలమధ్య పోరాటాన్ని రేపుతున్నారనీ, పాత అధిపత్యాన్నే ఇంకా కొనసాగించాలని ప్రయత్నిస్తున్నారనీ ఆయన వివరించారు 'అనేక శతాబ్దాలపాటు అణగద్రొక్కబడి, జాగృతమౌతున్న ఆఫ్రికాలో గతసంవత్సరం కొత్త తుపానులు బయలుదేరాయి ఆఫ్రికా ప్రజలు మేల్కొనడం నిజంగా హర్షించవలసిన విషయం" అని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానాన్ని ఆయనఖండించి, భారతీయుల హక్కులను సాధించడానికై మహాత్మా గాంధీ ఆ దేశంలోనే సత్యాగ్రహాన్ని ప్రారంభించారని ఆయన అన్నారు. జాతి విచక్షణను కొనసాగించడమే దక్షిణాఫ్రికా తనవిధానంగా రూపొందించు కొన్నదనీ యూరపునుంచి అక్కడకు వలసపోయినవారే ఈ విధానానికి కారకులని ఆయన అన్నారు.

హిట్లరుకూడాజాత్యహంకారసిద్ధాంతాలను అమలు జరిపి ప్రపంచాన్ని యుద్ధంలో ముంచారు. అటువంటి హిట్లరు చిహ్నాన్నే దక్షిణాఫ్రికా తన విధానానికి మూల సంభంగా ఎన్నుకున్నది' అని ఆయన వివరించారు. ఈ విధానాన్నే ఎల్లకాలము అనుసరించాలని దక్షిణాఫ్రికా కోరుతున్నదనీ, ఇది చాలా ప్రమాదకరమైన విషయమనీ ఆయన హెచ్చరించారు ఆఫ్రికా అంతటా నూతన శక్తులు ఉద్భవించి, నూతన పరిస్థితులను సృష్టిస్తున్నాయనీ, ఈ జాత్యహంకార సిద్ధాంతాలను ఆ శక్తులు సహించజాలవనీ ప్రధాని హెచ్చరించారు.

సరిహద్దు వివాదం

చైనా, ఇండియాలమధ్య ఉత్పన్నమైన సరిహద్దు వివాదాన్ని ఆయన ప్రస్తావించి 'మన దృష్టిలో చైనా మన భూభాగాలు కొన్నింటిని ఆక్రమించింది ఈ విషయంలో మన వైఖరి సుస్పష్టంగా ఉన్నది అయినప్పటికి శాంతియుత విధానాల ద్వారానే యీ సమస్యను పరిష్కరించుకొనాలని మనం భావిస్తున్నాము' అని అన్నారు. 'సరిహద్దు సమస్యపై ఇండియా అధికారులు చైనా అధికారులతో చర్చలు జరిపి సమర్పించిన నివేదికను 2, 3 రోజులలో ప్రభుత్వం విడుదల చేస్తుందని ఆయన వెల్లడించారు. ఇటువంటి విషయాలలో ప్రజాబలం ముఖ్యమనీ, దేశ ప్రయోజనాలకు హానికరం, తమ సిద్ధాంతాలకు విరుద్ధం అయిన దేనినీ అంగీకరించరాదని ప్రజలు దృఢంగా నిశ్చయించుకొనడం అత్యవసరమని ఆయన వివరించారు. ప్రజాబలం, ప్రజల నిశ్చయం ఈ విధంగా ఉన్నప్పుడు ప్రపంచంలో ఏ శక్తి మన గడ్డపై కాలుమోపజాలదని ఆయన ఉద్ఘాటించారు.

(మిగతా 3 వ పేజీలో)

గరిష్ఠపరిమితికన్నా భూదానమే ఉత్తమం

వినోబాభావే ఉద్ఘాటన

ఇస్లాంపూర్ ఫిబ్రవరి 12

శాసనాలద్వారా భూపరిమితికి గరిష్ఠ పరిమితిని నిర్ణయించడంకంటే భూదానమే ఉత్తమం శాసనంద్వారా జరిగే పని ఒత్తిడితో కూడు కొన్నది దీని వల్ల సత్ఫలితం కలిగితే ఇది న్యాయమైనదే కాని అలా జరగలేదు

భూదానంవల్ల ప్రతిఫలం ఇచ్చే సమస్యలు కాని, కోర్టు లావాదేవీలు కాని ఉండవు.

పసిపిల్ల వాడిని నిద్రపుచ్చాలంటే కొట్టి నిద్రపుచ్చలేము ఉయ్యాలలో పడుకోబెట్టి మెల్లిగా జోకొట్టాలి అని ఆచార్య వినోబాభావే నిన్న ఇక్కడ తన విడిదిలో భూదాన కార్యక్రమాన్ని వివరిస్తూ ఉద్ఘాటించారు.

ఈ వగర వీధులలో రెండు మూడేండ్ల క్రితం పెద్దపులులు సంచరిస్తుండేవి.

మూసీనదిలో పడి బాలుని మరణం

హైదరాబాదు, ఫిబ్రవరి 12

తురాబ్ మొహమ్మద్ అనే 18 సంవత్సరాల బాలుడు మూసీనదిలోపడి ఈవళ మరణించాడు చాదర్ఘాట్ వంతెనవద్ద ఇతనుబాతులను వేటాడుతుండగా ఈ దుస్సంఘటనజరిగింది

తన సోదరునితోబాటు బాతులను వేటాడటానికి చాదర్ఘాట్ వంతెన వద్దకు ఇతను వెళ్ళాడు రెండుబాతులను కొట్టాడు అందులో ఒకటి నది మధ్యంలో పడిపోయింది. దాన్ని తెచ్చుకొడానికి నదిలో దూకాడు తిరిగి ఒడ్డుకు చేరలేకపోయాడు ఒడ్డున ఉన్న సోదరుడు చేసినహాహాకారాలువిని జనం పోగయినారు కాని అతన్ని రక్షించలేక పోయారు. పోలీసులుకూడా అక్కడకు వచ్చారు తుదకు పోలీసులు తమ డ్రైవరు వెంకన్నను పిలిపించారు. పోలీసు వెంకన్న ఈ బాలుని శవాన్ని ఒడ్డుకు చేర్చారు.

హైదరాబాదు, ఫిబ్రవరి 12

సంగంలో బాపూఘాట్‌వద్ద గాంధీజీ అస్థికల నిమజ్జన దినం జరిగింది.

ప్రవీణ చంద్ర భంజదేవ కు మహారాజపోదారద్దు

అసాధారణ గెజిటెడ్‌లో రాష్ట్రపతి ప్రకటన

విజయచంద్ర భంజదేవ్‌కు ప్రభుత్వం గుర్తింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

అభ్యంతరకర చర్యలకు పాల్పడినందుకుగాను బస్తర్ మహారాజ ప్రవీణ చంద్రభంజ దేవ్ గుర్తింపును రద్దు చేసినట్టు రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నేడు ప్రకటించారు.

శ్రీ ప్రవీణ చంద్ర భంజదేవ్ స్థానంలో ఆయన సోదరుడు విజయ చంద్రభంజదేవ్ బస్తర్ పాలకుడుగా గుర్తింప బడ్డాడు.

శ్రీ భంజదేవ్ చర్యల వల్ల తానే విచారకరమైన నిర్ణయం చేయవలసి వచ్చినదనీ, మాజీ బస్తర్ సంస్థానాధిపతిగా ఆయనకు సిద్ధించిన సౌకర్యాలను అనుభవించే సౌకర్యాన్ని ఆయన నూతన చర్యల ఫలితంగా కోల్పోయారనీ ఈ ప్రకటన వెల్లడిస్తున్నది.

బస్తర్ సంస్థానాధీశుని వారసుడుగా ప్రవీణ చంద్రభంజదేవ్ సోదరుని రాష్ట్రపతిగుర్తించారు. శ్రీప్రవీణ చంద్రభంజదేవ్ భరణం సాలీనా 210 వేలు కాగా ఆయనసోదరుడు విజయచంద్రభంజదేవ్‌కు 190 వేల భరణం మంజూరు చేయబడినది

శ్రీ రంగా విమర్శ

నేర నిరోధకచట్టంక్రింద బస్తర్ మహారాజాను నిర్బంధించడంద్వారా ప్రభుత్వం అచట్టాన్ని దుర్వినియోగం చేసిందని స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య రంగా నేడిక్కడ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ తొందరపాటు చర్యవల్ల కొండజాతి ప్రజలలోనేకాక, మాజీసంస్థానాధిపులలోకూడా ఎటువంటి పరిణామాలు కలుగుతాయో ఊహించి చెప్పడం కష్టమని ఆయన అన్నారు. బస్తర్ మహారాజా కుటుంబవ్యవహారాలలో ప్రభుత్వం ఏవో అధికారాలున్నట్టు వ్యవహరించడం శోచనీయమనికూడా ఆయనవిమర్శించారు.

ఎన్నికలలో కాంగ్రెస్ విధానాలకు ప్రాధాన్యత

:(0):

ప్రధాని నెహ్రూ ఉద్బోధ

జలంధర,ఫిబ్రవరి 12

వ్యక్తిగతమైన పలుకుబడి, ప్రాబల్యాల వల్ల కాక సంస్థ సిద్ధాంతాలను ప్రజలకు నచ్చచెప్పడంద్వారా ఎన్నికలలో గెలుపొందా లని ప్రధాని నెహ్రూ కాంగ్రెస్ వాదులకు సూచించారు.

(మిగతా 3 వ పేజీలో)

రష్యాచే శుక్రమండలం రాకెట్ ప్రయోగం

మాస్కో, ఫిబ్రవరి 12

శుక్రగ్రహం లక్ష్యంగా రష్యా నేడొక రాకెట్‌ను అంతరిక్షంలోనికి ప్రయోగించింది దీనికి "అంతర్గ్రహ స్థావరం" అని రష్యా నామకరణం చేసినది

ఈ రాకెట్ శుక్రమండలాన్ని వచ్చే మార్చి 2వ వారంలో చేరుకుంటుందని తెలుస్తున్నది ఈ అంతరిక్షస్థావరం బరువు 643 5 కిలో మీటర్లు (సుమారు 1420 పౌన్లు) సోవియట్ అంతరిక్ష పరిశోధనా కార్యక్రమంలో భాగంగా భూమి చుట్టూ పరిభ్రమించే ఒక ఉపగ్రహాన్ని ప్రయోగించినట్టు కూడా టాస్ వార్తాసంస్థప్రకటించినది

చైనాలో ఆహార పదార్థాల కొరత

(0)

రేషన్ దుకాణాల వద్ద ప్రజల పడిగాపులు

పెకింగ్, ఫిబ్రవరి 12

వచ్చే బుధవారం నాడు ప్రారంభమయ్యే నూతన సంవత్సర పండుగలకుగాను అదనపు రేషన్లు వంచే సందర్భంగా పెకింగ్‌లోని అన్ని ఆహార వంపిణీ కేంద్రాల వద్ద ప్రజలు మిక్కుటంగా బారులు తీరారు.

అధికారులు ఉడక బెట్టిన చేపలు, మాంసం, కూరగాయలు, పండ్లు వంటి కేంద్రాలవద్ద శీతాకాలపు సులివెచ్చని వాతావరణంలో ప్రజలు బారులు తీరారు. ఈ ప్రత్యేకకోటాలో మనిషికి ఒక పొందు చేపలు, రెండు జౌన్సులమాంసం, కొద్దిగాతెల్లకాబేజి, ఆపిల్స్ తదితర పండ్లు మరికొందరికి వంటనూనె ఇస్తున్నారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ వసంత కాలపు విందులకుగాను ఇతర నగరాల్లో, గ్రామాల్లో ప్రత్యేకంగా ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నది, లేనిది తెలియడం లేదు.

ప్రకృతి వైపరీత్యాల వల్ల గత సంవత్సరం పంటలు దెబ్బతిన్నాయి. అందువల్ల శీతాకాలపు ఆహార పదార్థాలన్నీ అయిపోయినాయి.

లూనాపట్టణం తిరిగి ఆక్రమణ

ఎలిజబెత్‌విల్లీ, ఫిబ్రవరి 12

లూనా పట్టణాన్ని లోగడ ఆక్రమించుకున్న బలూబా సేనలు ఉపసంహరించుకున్న- తరువాత ఆ పట్టణాన్ని తమ సేనలు వైపసం చేసుకున్నాయని కటాంగా అధ్యక్షుడు పోంబే నేడు ప్రకటించాడు. బలూబా సైనికులు ఎక్కువ ఆయుధాలను విడచిపెట్టి వెళ్ళిపోయినట్టు కూడా ఆయన వివరించాడు.

ఒక్క తుపాకి గుండుగైనా కాల్చవలసిన అవసరంలేకుండా తమ సేనలు యీ నగరాన్ని స్వాధీనం చేసుకొనగలిగాయనీ, బలూబాలు వదలివెళ్ళిన ఆయుధసామగ్రి విస్తారంగా తమ స్వాధీనమైనదనీ ఆయన వివరించారు. ఈ ప్రాంతంనుంచి సమితి దళాలు వైదొలగి పోయినందుననే తాము రక్తపాతం లేకుండా యీ పట్టణాన్ని స్వాధీనం చేసుకొనగలిగామని ఆయన అన్నారు.

లుముంబా వ్యవహారం ఆంతరంగిక విషయము

పోంబే వింతవాదం: సమితి ప్రతినిధులతో చర్చలకు నిరాకరణ

ఎలిజబెత్ విల్లీ, ఫిబ్రవరి 12

పాట్రిస్ లుముంబా జైలునుంచి తప్పించుకొని పోయినవిషయం కేవలం కటాంగా అంతరంగికవిషయమనీ, ఈ విషయంలో సమితి వ్యవహరించడం అనవసరమనీ కటాంగా అధ్యక్షుడు పోంబే నేడిక్కడఅన్నారు.

లుముంబావిషయంలో వెలువడిన వదంతుల విచారణకుగాను సమితి ప్రత్యేకసంఘం ఇక్కడకు చేరిన కొద్దిసేపటికి ఆయన విలేకరులతో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

లుముంబా తప్పించుకొని పోవడానికి సమితి యుద్ధకోవిళాలే కారణమని ఆయనఆరోపించారు లుముంబా విషయంలో వెలువడిన ఆరోపణలపై విచారణకుగానుఐక్యరాజ్యసమితిలో ప్రతినిధి నాయకత్వంలో సమితి కార్యదర్శి పంపిన ఒకప్రతినిధిబృందం నేటి ఉదయం ఇక్కడకు చేరినది తప్పించుకొని పోయిన లుముంబా ప్రవృత్తి నాయకులపైకి రుసరుసలాడుతున్నఅన్వేషణపై దృష్టిగా అధికారులు నేడు మౌనం వహించారు. కటాంగాలోని సమితి ప్రతినిధి బెల్జియన్ లుముంబాను సంబంధించిన పోస్టర్లను కొనుగోలు చేసి పోంబేకుంచి ఇంతవరకు బదాబు రాలేదు. లుముంబా ప్రస్తుతులు పట్టుబడితే వారిని కారుణ్యదృష్టితో చూడవలసినదని బెల్జియన్లు కోరినట్లు కటాంగా ప్రతినిధి ఒకరు వల్లడించారు.

లియోపోల్డ్ విల్లీనుంచి వచ్చిన సమితి ప్రత్యేక ప్రతినిధిగర్ తానాను ఐదు జనరల్ అయామాలు కలుసుకొనడానికి పోంబే నిరాకరించారు.

జాతీయ పండుగలు మద్యనిషేధం

రాష్ట్రప్రభుత్వం ఉత్తరువుపై ఉమ్మెత్తల కేశవరావు హర్షం

హైదరాబాదు, ఫిబ్రవరి 12

ఐదు ప్రధానమైన జాతీయ పండుగల రోజున కల్లు, సారా దుకాణాలను మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువుపట్ల కేంద్ర మద్యనిషేధ సంఘం సభ్యులు, రాష్ట్ర మద్యనిషేధ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఉమ్మెత్తల కేశవరావు తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

తెలంగాణా ప్రాంతంలో మద్యనిషేధాన్ని అమలు చేయడానికి ఇది తొలిమెట్టుగా ఉపయోగ పడాలని, యీ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల మధ్య పక్షపాత వైఖరిని తొలగించడానికి వెంటనే పూను కోవలసిన సమయం ఆసన్నమైందని శ్రీ ఉమ్మెత్తల కేశవరావు యీవేళ చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

మద్యనిషేధ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని అభ్యర్థిస్తూ ఆయన, మొదట స్త్రీలకు, 20 సంవత్సరాలలోపు బాలబాలికలకూ మద్యాన్ని సరఫరా చేయడం నిలిపివేసే ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం పరిశీలించాలని కోరారు.

పోర్చుగల్ ప్రభుత్వం రద్దుకు ప్రతిపక్షాల ఉద్యమం

లిస్బన్, జనవరి 12

శ్రీ సాలజార్ ప్రధానిగా గల జాతీయ ప్రభుత్వాన్ని రద్దుచేసి, రాజ్యాంగం హామీయిచ్చిన స్వాతంత్ర్యాలను ప్రజలకు లభింప జేయవలసిందని అధ్యక్షునికోరుతూ పోర్చుగల్లులోని ప్రతిపక్షాలు గత సోమవారం తీర్మానించారు.

ఈతీర్మానాన్నిబలపరుస్తూ పోర్చుగల్‌లోని రాజధాని తరువాత ప్రాముఖ్యనగరం "ఒపోర్టో" నుంచి నిన్న ప్రతినధుల సభ్యులు, అధ్యక్షునికి తంతి పరంపరలను పంపారు ఇందులో ఒక తంతిపై 70 మంది ప్రజానాయకులు సంతకాలు చేశారు. "సియారా నోవా" అనే దినపత్రిక కూడా ప్రతిపక్షాల తీర్మానాన్ని అధ్యక్షుడు హర్షించాలనీ, పత్రికలపై గల సెన్సారు నిబంధనలను ఉపసంహరించాలని కోరింది

"రయారియా - డి - లిస్బువా" పత్రిక కూడా ప్రతిపక్షాలతో సమర్థిస్తూ, పోర్చుగీసు పౌరులందరు ఏకమై ప్రజానాయకుల తీర్మానాన్ని సాధించ స్థిరచిత్తులయ్యారని ఉద్బోధిస్తున్నది.

కెన్నెడీ విధానాలపై క్యూబా ప్రధాని విమర్శ

హవానా, ఫిబ్రవరి 12

అమెరికా అధ్యక్షుడు జాన్‌కెన్నెడీ, క్యూబా ప్రభుత్వంపట్ల అనుసరిస్తున్న, దురాక్రమణ రెచ్చగొట్టే పైబరులను, క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో తీవ్రంగా విమర్శించారు.

జాతీయం చేయబడిన పరిశ్రమల కార్మిక సభలో నిన్న ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

క్యూబా సాధించిన ఆర్థిక విజయాలవల్ల, అమెరికన్ సామ్రాజ్యవాదులకు పిచ్చెత్తినట్టి కెన్నెడీకి విద్య పట్టలం లేదని ఆయన విమర్శించారు.

ముడిస్ టీ

బహుమతి కూపన్ల ఫలితాలు

హైదరాబాద్ నగర మేయరు శ్రీ వేదప్రకాశ్ దుసాజ్‌చే "డ్రా" జరుపబడినది

1. దిగుమతి చేయబడిన ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ రేడియో	—	నెం. 1106
2. ఉషా టేబుల్ ఫ్యాన్	—	నెం. 18
3, 4. ఒక్కొక్క నెంబరుకు ఒక కూజా	—	నెం. 1265: 361
5 నుంచి 10 వరకు: థర్మాస్ ఫ్లాస్కులు	—	నెం. 1796: 2033: 1189: 359: 686: 1362
11 నుంచి 13 వరకు: ఒక్కొక్క నెంబరుకు ఒక స్టా	—	నెం. 1246: 1546: 2287
14. ఎలక్ట్రిక్ స్టా	—	నెం. 976

మీరు అధికంగా చెల్లించ గలగవచ్చు కాని "ముడిస్ టీ" ని మించినది మీకు దొరుకదు

15. అద్దం	—	నెం. 2553
16 నుంచి 27 వరకు: ఒక్కొక్క నెంబరుకు ఒక గ్లూకో నెం. 2 టిన్ను	—	నెం. 88: 1999: 1657: 850: 1930: 485: 1758: 564: 1127: 616: 392: 2211
28 నుంచి 39 వరకు: ఒక్కొక్క నెంబరుకు ఒక మొనాకో రౌంట్ టిన్	—	నెం. 972: 848: 1557: 2288: 154: 411: 2392: 1988: 311: 2149: 2797: 885
40 నుంచి 51 వరకు: ఒక్కొక్క నెంబరుకు ఒక అర్. డి. పాడరు టిన్ను	—	నెం. 1016: 138: 224: 542: 2545: 150: 1321: 2100: 2752: 2490: 2152: 1293
52 నుంచి 101 వరకు: ఒక్కొక్క నెంబరుకు ఒక క్యాలండర్ గర్ల్ టిన్	—	నెం. 2099 1903: 2289: 1077: 1690: 664: 1863: 2010: 833: 879: 1746: 769: 209: 189: 76: 415: 576: 2296: 1108: 2083: 981: 571: 2479: 1336: 270: 2807: 256: 1181: 1184: 621: 515: 2190: 1403: 1369: 2447: 1712: 641: 1537: 2554: 125: 123: 773: 907: 2766: 1556: 1745: 968: 586: 1798: 253

డిస్ట్రిబ్యూటర్లు

ఎవరెస్ట్ ఏజన్సీస్

తిలక్ రోడ్ హైదరాబాద్

ఫోన్: 5900

పంచాంగం

13 ఫిబ్రవరి 1961
సోమవారము

శార్వరి సంవత్సర మాఘ బహుళ త్రయోదశీరాత్రి 8 51 వరకు ఉత్తరా షాఢ రాత్రి 1.00 వరకు వర్జ్యం ఉదయం 10 50 మొదలు 12.15 వరకు, పునః వర్జ్యం తెల్లవారు ఝామున 4.32 మొదలు 5.57 వరకు

మహాశివరాత్రి

వ్యాపారస్తులకు :— వెండి బంగారాలు మంది. ప్రత్తినూలు మంది. నూనె దినుసులు ధరలు తగ్గుదలగా ఉండును చింతపండు బెల్లం పసుపు, కొబ్బరి మిర్చివగైరా మంది ధాన్యాలు అపరాలు నిలకడగా ఉండును

రైతులకు — యీ దినం ఏ వ్యవసాయపు పనులకు మంచిదికాదు. సరిహద్దు తగాయిదాలు రాగల అవకాశాలున్నవి

మంచివెడ్డలు :— పుణ్య ధర్మ కార్యాలకు, వృత్తి వ్యాపారాలకు లాయర్లను సంప్రదించుటకు, దేవతా దర్శనములకు మంచిది. ప్రయాణాలకు డబ్బు లావాదేవీలకు, ప్రతికూలము, ముఖ్యమైన పనులు వాయిదా వేసుకోండి, వినోదాలకు అనుకూలము

అదృష్ట సంఖ్యలు :— 6-4-7

అణువులు-యుద్ధం, శాంతి

శ్రీ వి. కె. మీనన్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయటానికి వ్రపంచం పాక్షికంగా అంగీకరించే పరిస్థితి నేడు ఏర్పడినట్లు రక్షణ మంత్రి శ్రీ వి. కె. మీనన్ "అణువులు - యుద్ధం, శాంతి" అనే అంశంపై మాట్లాడుతూ వ్రసంగించారు రక్షణ మంత్రిత్వశాఖ ఇక్కడ 'ఆరోగ్యంకోసం అణువులు' అనే వ్రదర్శనాన్ని ఏర్పాటుచేసింది. ఈ పరీక్షలు నిరవధికంగా కొనసాగించటంలో ఉన్న వ్రమాదాలను వ్రస్తావించి, బ్రిటన్, అమెరికాలలో యీ పరీక్షలపట్ల ప్రజాభిప్రాయం పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నదన్నారు.

పారిశ్రామిక రంగంలోను, శాస్త్ర రంగంలోను పురోగమించిన ప్రతి దేశానికి నేడు అణుబాంబులను తయారు చేయగల శక్తి ఉన్నదనీ, వ్రపంచంలో నేడు అణు బాంబులు కుప్పలు తివ్వలుగా ఉన్నాయనీ, అమెరికా, రష్యాలే కాకుండా ఏ దేశమైనా వ్రపంచానికి ముప్పుతెచ్చి పెట్టగలదనీ అన్నారు శ్రీ మీనన్

"యీ బాంబులను అంతర్జాతీయ యుద్ధాలకే కాకుండా స్థానిక యుద్ధాలకు కూడా ఉపయోగించే పరిస్థితి ఏర్పడింది. పోర్చుగల్, ఫ్రాన్సులో పోర్చుగల్ వలస దేశాలలోను, అల్జీరియాలోను వాటిని వ్రయోగించినా ఆశ్చర్యంలేదు అందువల్ల యాదృచ్ఛిక యుద్ధాల వ్రమాదం ఎక్కువైంది" అని శ్రీ మీనన్ అన్నారు.

నేపాల్ సమస్యపై శ్రీ జె. పి. వ్రకటన

వ్రజాస్వామ్య వ్యవస్థ తిరిగి నెలకొంటుందని ఆశాభావం

పాట్నా, ఫిబ్రవరి 12

శ్రీ జయవ్రకాశ్ నారాయణ్ నిన్న తొలిసారిగా నేపాల్ పరిస్థితిపై తమ అభిప్రాయాలు వెల్లడించారు

"నేపాల్ రాజు త్వరలోనే రాజకీయ ఖైదీలనందరిని విడుదలచేసి, వ్రజల స్వతంత్ర బావాల రూపమైన పార్లమెంటును పునరుద్ధరిస్తారని ఆశిస్తున్నా"నని శ్రీ జె పి చెప్పారు

"నేపాల్‌లో జరిగిన సంఘటనపై వేనింతవరకు వ్యాఖ్యానించకపోవడానికి కారణం—నాకానంఘటనపై వ్యక్తిగత్త, ఆవేశం కలగకపోవడం కాదు. నేపాల్ కాంగ్రెసుతోను, శ్రీ కొయిరాలతోను నాకు గల సాన్నిహిత్యం వల్ల. నన్ను ఇతరులు అపార్థం చేసుకుంటారనే అనుమానంతో ఇంత కాలం మౌనం వహించానని శ్రీ జయవ్రకాశ్ అన్నారు

ఘనా సమాజ వికాస వ్రథకం

400 వేల పౌన్లు కేటాయింపు

అక్రా, ఫిబ్రవరి 12

ఘనా ఉత్తర వ్రాంతాలలో సమాజ వికాస వ్రథకం క్రింద ఘనా వ్రభుత్వం 400 వేల పౌన్లు కేటాయించింది

ఈ వ్రకటన చేస్తూ, ఉత్తర వ్రాంత కమిషనరు వ్రజలకు ఒక హెచ్చరిక చేశాడు వ్రభుత్వమే వ్రజలకు కావలసిన అన్ని పనులు చేస్తుందని భావించకూడదని, వ్రజలు బచ్చికంగా యీ కార్యక్రమాలను కృషి చేయాలని హెచ్చరించాడు

భోపాల్, ఫిబ్రవరి 12

వ్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను లాభదాయకంగా నడపడానికి తగు మార్గాలను సూచించే నిమిత్తం వ్రభుత్వం ఒక సంఘాన్ని నియమించిందని మధ్యవ్రదేశ్ వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ జాజూ నిన్న అసెంబ్లీలో వెల్లడించారు.

వైద్యకళాశాలల్లో రెండు అంచెల పద్ధతి

మొదలియార్ సంఘం పరిశీలనలో ఉన్నట్లు ఆరోగ్య మంత్రి శ్రీ పి వి జి రాజు వ్రకటన

(ఆంధ్రభూమి వ్రతినిధి)

హైద్రాబాదు, ఫిబ్రవరి 12

దేశంలో వైద్య కళాశాలల్లో రెండు అంచెల పద్ధతిని వ్రవేశపెట్టే విషయం ఆరోగ్య సర్వే, వ్రమాణికుల విషయాలను చూస్తున్న డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ సంఘం వారి పరిశీలనలో ఉన్నదని రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు వెల్లడి చేశారు.

బడ్జెకా కామర్సు కళాశాల (సాయంవిభాగం) వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ ఆరోగ్యమంత్రి మనరాష్ట్రంలో వైద్యవిద్యకు సంబంధించినంతవరకు వైద్య కళాశాలల్లో ఇలాంటి రెండు అంచెల (డబుల్ షిఫ్టు) పద్ధతిని వ్రవేశపెట్టే అవసరం లేదని, ఎనిమిది కళాశాలల్లోని, 850 సీట్లు మనరాష్ట్ర అవసరాలకు సరిపోతాయని వారు అన్నారు

కళాశాలల్లో సాయం విభాగాలను నిర్వహించే విషయాన్ని వ్రస్తావిస్తూ ఆరోగ్య మంత్రి సాయంవిభాగాలను జిల్లాలలోకూడా నక్షత్రమంగా నిర్వహించడానికి వీలవుతుందనీ, ఇందువల్ల భవనాలపైనా, తదితర అనేక సౌకర్యాలపైనా అదనపు ఖర్చులు తగ్గించడానికి వీలౌతుందనీఅన్నారు. 'ఈ రోజుల్లో విద్యాభ్యాసానికయ్యే కర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయి వ్రణాళికలు తగ్గిపోతున్నాయి విద్యా విషయకమైన వ్రణాళికలు రచించేవ్రుడు వ్రణాళికలకు ప్రాముఖ్యత వచ్చే విధంగా విద్యావిధానాన్ని రూపొందించాలి. విద్యాసమాణాలు పెరగాలి. వ్రతిజిల్లాలోకనీసం రెండు ప్రామాణిక కళాశాలలు ఏర్పడాలి' అని శ్రీ రాజు అన్నారు.

జీవితంలో ఆశావాద దృక్పథాన్ని అలవరచుకొని, తమ స్థితిని బాగుపరుచుకోడానికి అవిశ్రాంతంగాకృషి చేయాలని శ్రీ రాజు విద్యార్థులకు హితవుగ అపారు.

అంతకుముందు శ్రీమతి భారతీదేవి వ్రార్థనానంతరం కళాశాలవ్రిన్సిపాలు శ్రీ కే జి శ్రీనివాస్ మంత్రికి స్వాగతం చెప్పారు పగటి కళాశాల విద్యార్థులకువలెనే సాయంకాళాశాల విద్యార్థులకు కూడా ఉపకార వేతనాలు తదితర సదుపాయాలూ కల్పించాలని వ్రిన్సిపాలు వ్రభుత్వాన్ని అభ్యర్థించారు.

విద్యారినంఘం అధ్యక్షుడు శ్రీ కె వెంకటరావు కూడా వ్రసంగించారు కళాశాల విదారినంఘ కార్యదర్శి శ్రీ ఏ. ఎస్. సోమయాజులు వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీ ఎమ్ గోవర్నర్‌దాస్ క్రీడానివేదిక సమర్పించారు. సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఎమ్ హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు.

ఓటర్ల జాబితాల సవరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 12

హైదరాబాదు పురపాలక సంఘం వ్రాంతంలో ఉన్న శాసన సభ నియోజక వర్గాల ఓటర్ల జాబితాలను సవరించే కార్య క్రమం త్వరలోనే వ్రారంభిస్తారు.

1961 జనవరి 1 నాటికి 21 సంవత్సరాల వయస్సు నిండిన వ్రతి పౌరుడూ, తాను నివసిస్తున్న వ్రాంతపు నియోజక వర్గంలో ఓటరుగా నమోదు కావడానికి అర్హుడు.

ఈ విషయాన్ని వ్రకటించే పురపాలక సంఘంవారి వ్రతికా వ్రకటనలో ఈ క్రింది విషయాలు పేర్కొన్నారు.

మార్చి 21 నుండి ఏవ్రిల్ 30 వరకు ఇంటింటికి తిరిగి ఓటర్ల పేర్లు నమోదు చేసుకుంటారు. జాబితా 1 సముసాయిదా పట్టికల వ్రచురణ జరుగుతుంది వ్రాథమిక పట్టికలలో తమ పేర్లు లేనివారు 6 వ ఫారంలో క్లెయిము దరఖాస్తును జులై 31 లోగా రిజిస్ట్రేషను అధికారికి గాని, ఆయన ఇందు నిమిత్తం నియమించిన మరో అధికారికి గాని సమర్పించుకోవాలి. తదితర అభ్యంతరాలు కూడా 7 వ ఫారంలో అలాగే సమర్పించుకోవచ్చు అక్టోబరు 3నాటికి ఎన్నికల పట్టికల తుదివ్రతులు తయారౌతాయి

క్లెయిము దరఖాస్తుపైన గానీ, అభ్యంతరాలపైన గానీ ఓటర్ల జాబితాలో పేరున్న మరొక వ్యక్తి సంతకంలో పంపుకోవాల్సి ఉంటుంది అలాగే ఏదైనా పేరును ఓటర్ల పట్టికలో చేర్చడం పట్ల అభ్యంతరం తెలిపే దరఖాస్తుల పైన కూడా ఓటర్ల జాబితాలో పేరున్న మరొక వ్యక్తి సంతకంలో ఉండాలి ఫారాలను, పురపాలక సంఘం కార్యాలయంలోని ఎన్నికల విభాగం నుండి ఉచితంగా పొందవచ్చు

ఓటర్ల జాబితాల సవరణ కార్యక్రమంలో నిమగ్నులైన అధికారులు వ్రజలు, రాజకీయ పక్షాలు సంపూర్ణంగా సహకరించాలి. ఇంతవరకు ఓటర్ల జాబితాలలో తమ పేర్లు నమోదు చేయించుకోని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

రిక్షా డ్రైవర్ పై పోలీసు దురాగతాలు

కార్మిక నాయకుల నిరసన

హైదరాబాదు, ఫిబ్రవరి 12

రోడ్డు నియమాలకు భంగంగా నడుచుకున్న రిక్షా డ్రైవర్ల రిక్షాలను జప్తుచేసే పోలీసుల చర్యలు స్థానిక కార్మిక నాయకుల ఉద్రిక్తతకు కారణభూతమౌతున్నవి

పోలీసులు చేస్తున్న యీ తలబిరుసు దురాగతాల వల్ల పేద రిక్షా డ్రైవర్లు ఒక వైపున ఆనాటి సంపాదనను సంపాదించుకోలేక పోవడంతో బాటు మరో వైపున మేజిస్ట్రేటు విధించే అధిక జరిమానాలు చెల్లించుకోవలసి వస్తున్నదనీ, అంతగా అయితే నియమాలను ధిక్కరించే రిక్షా డ్రైవర్ల పేర్లను, లైసెన్సు నంబర్లను రాసుకొని వారిమీద పోలీసులు చాలాన్లు సమర్పించ వచ్చుననీ, అంతేగాని, రిక్షాలను జప్తు చేయడం అక్రమమనీ శ్రీ యుతులు జి వెంకటస్వామి టి అంజయ్య, ఎమ్ ఎమ్ హషీమ్, వ్రభృతి కార్మిక నాయకులు ఒక వత్రికా వ్రకటనలో పేర్కొన్నారు.

ఉస్మానియా ఉద్యోగుల వేతనాల పెంపు

నిండికేటుచే ఉపసంఘం నియామకం

హైదరాబాదు, ఫిబ్రవరి 12

ఉస్మానియా విశ్వకళాపరిషత్తు ఉద్యోగుల వేతనాలను పెంచడానికి విశ్వకళాపరిషత్తు సిండికేటు ఒక ఉపసంఘాన్ని నియమించింది.

రాష్ట్రవ్రభుత్వ వేతన సంఘం సిఫారసులతో నిమిత్తం లేకుండా ఈ సంఘంవారు ఉద్యోగుల వేతనాలపెంపుదలను సిఫారసు చేస్తారు.

విశ్వకళాపరిషత్తులో ఉద్యోగాలు చేస్తున్న నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు, నాల్గవ తరగతి ఉద్యోగులు పెటుకున్న విజ్ఞప్తులపై విశ్వకళాపరిషత్తు అధికారులు, అదనపు వ్యయాన్ని భరించడానికిగాను రాష్ట్ర వ్రభుత్వాన్ని విరాళం కోరారు. కాని విశ్వకళాపరిషత్తు సర్వస్వతంత్ర వ్యవస్థకనుక, కొత్త జీతాలను అమలు చేయడానికి తనదారి తానే చూసుకోవాలనే వాదంపై రాష్ట్రవ్రభుత్వం విశ్వకళాపరిషత్తు అధికారుల అభ్యర్థనను త్రోసివుచ్చింది.

విశ్వకళాపరిషత్తు సిండికేటు ఈ మధ్య సమావేశమైనవ్పుడు ఈ విషయాన్ని వైస్ ఛాన్సలర్ సిండికేటు ఎదుట పెట్టారు దానిపై సిండికేటు పై ఉపసంఘాన్ని నియమించింది

ఈ సందర్భంలో వైస్ ఛాన్సలర్ త్వరలో ఉద్యోగుల వ్రతినిధులను కలుసుకుంటారు.

ఇంద్ర భవన్ హోటలు కార్మికుని వ్యవహారం విచారణ

కార్మికుని పక్షంగా న్యాయస్థానం తీర్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

నారాయణగూడాలోని ఇంద్ర భవన్ హోటలు యజమాని ఆ హోటలులో పనిచేస్తున్న ఒకరిని బర్తరఫ్ చేయగా హైదరాబాద్ కార్మిక న్యాయస్థానం యీ వ్యవహారాన్ని విచారించి ఇతనిని తిరిగి పనిలోనికి చేర్చుకోవాలని తీర్పు ఇచ్చారు

ఈ కార్మికుడు బోనస్ కావాలని కోరినందుకు యజమాని ఇతని బర్తరఫ్ చేసినట్లు వ్రధాన న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు ఈ కార్మికునికి యీ వ్యవహారంలో అయిన ఖర్చుల క్రింద హోటలు యజమాని రూ॥ 20 లు చెల్లించుకోవాలని కూడా తీర్పు ఇచ్చారు

అల్జీయర్స్‌లో ఇద్దరిమృతి, 7గురికి గాయాలు

అల్జీయర్స్, ఫిబ్రవరి 12

అల్జీరియా విప్లవకర్యలలో నిన్న ఇరువురు మరణించారని. ఏడుగురికి గాయాలు తగిలాయని వార్తలు వచ్చాయి

గత 48 గంటలలోను 200 మంది విప్లవకారులను నిర్బంధించినట్లు సైనిక శాఖాధికారులు వ్రకటించారు

చంద్రమండలాన్ని తాకి తిరిగివచ్చిన రేడియో సందేశాలు

హూమెరా రాకెట్ స్థావరం, (ఆస్ట్రేలియా) ఫిబ్రవరి 10

అమెరికానుంచి బయలుదేరిన రేడియో సందేశాలు చంద్రమండలాన్ని తాకి తిరిగి భూమండలంలోని గమ్యాన్ని నేడు వ్రథమంగా చేరాయి. ఈ సందేశాలు 2 44 సెకన్లలో కాంతివేగంతో సమానమైన వేగంతో 4 55,682 మైళ్ళ దూరం వ్రయాణించాయి ఒక ఖండంనుంచి పంపబడిన రేడియో సందేశాలు చంద్రమండలాన్ని తాకి తిరిగి మరో ఖండంలోని గమ్యాన్ని చేరడం ఇదే వ్రథమం.

ఒక్క రోజులో రూ 15 లక్షల పొదుపు

శ్రీమతి తారకేశ్వరి సిన్హా పాదయాత్రా సాధన

మెంగుళూరు, ఫిబ్రవరి 12

కేంద్ర వ్రభుత్వ అర్థికశాఖ ఉపమంత్రి, జాతీయ పొదుపు ఉద్యమ కేంద్ర సలహా సంఘాధ్యక్షురాలు శ్రీమతి తారకేశ్వరి సిన్హా నిన్న మెర్కారానుంచి, మెంగుళూరుకు పాదయాత్ర చేశారు

ఈ యాత్రలో ఆమెవెంట మైసూరు అర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ సుమ్మద్దీన్ కూడా వున్నారు త్రోవలోని మెంగుళూరు బస్తీలోను వీరు జాతీయ పొదుపు ఉద్యమానికి రూ 15 లక్షవసూలు చేయగలిగారు.

శ్రీమతి సిన్హా నాలుగు రోజుల పాదయాత్రలోను మొత్తం రూ 35 లక్షలు ఈ వుద్యమానికి మదువుగా సాధించగలిగారు

సంఘ సేవకులకు శ్రీ గోపాలరెడ్డి హితవు

బొంబాయి, ఫిబ్రవరి 12

దేశాన్ని ఎదుర్కొనే సాంఘిక సమస్యల పరిష్కారానికి సాంఘిక కార్యకర్తలు తమను తాము అంకితం చేసుకోవా"లని కేంద్ర రెవిన్యూ పౌర వ్యయాల మంత్రి శ్రీ బెజవాడ గోపాల రెడ్డి నిన్న ఉద్బోధించారు.

శ్రీ రెడ్డి, అమెరికా సమాచారశాఖ, అఖిలభారత సాంఘిక కార్యకర్తల మహారాష్ట్రశాఖ సంయుక్తంగా ఏర్పాటుచేసిన సాంఘిక సంక్షేమ వారోత్సవానికి ప్రారంభోత్సవం చేశారు.

'సాంఘికదురాచారాలనురూపుమాపడానికి కేంద్రం శాయకక్తులు కృషి చేస్తున్నవి కాని సాంఘిక కార్యకర్తలుఅసంఖ్యాకంగాముందుకు వచ్చి సహకరించకపోతే యీ సాంఘిక సమస్యలను పూర్తిగా పరిష్కరించడానికి వలను పడదు' అని ఆయన వివరించారు.

మొదట్లో అమెరికా సమాచారశాఖ బొంబాయి ప్రాంతాధికారి శ్రీ ఎలిక్సి శ్రీ రెడ్డికి స్వాగతం చెవుతూ అమెరికా అర్థికంగా ఘన ప్రమాణాలను సాధించినట్లు గర్వపడుతున్నప్పటికీ, అది పరిష్కరించవలసిన సాంఘిక సమస్యలనేకం వుండిపోయాయి మీదేశ సాంఘిక కార్యకర్తల అనుభవం, యీ దేశంలో సారూప్య సాంఘిక సమస్యల పరిష్కారానికి అధికంగా దోహదం కాగల" దని చెప్పారు.

ఎలెన్‌రాయ్ హత్య

న్యాయస్థానంలో నిందితుని వాగ్మూలం

డెహ్రాడూన్ ఫిబ్రవరి 12

ఎలెన్‌రాయ్ హత్య సందర్భంలో జనవరి 31 న అరెస్టుచేయబడిన బసంత్‌కుమార్, నగర న్యాయమూర్తి శ్రీ పి. యస్. భండారి ఎదుట గురువారంనాడు తన వాగ్మూలాన్ని పూర్తిచేశాడు.

ఈ వాగ్మూలంలో బసంత్‌కుమార్ ఇలా చెప్పాడు; యీ కేసులో రెండవ ముద్దాయికి డబ్బు అవసరం చాలా ఎక్కువగా ఉన్నదనీ, ఎలెన్‌రాయ్ ఇంట్లో దొంగతనం చేసేందుకు డిసెంబరు 10-18 ల మధ్య కుట్ర పన్నామనీ, డిసెంబరు 18 న అనగా హత్యజరిగిన రోజున రాత్రి 8 గంటలకు రెండవ ముద్దాయి తన వదకు వచ్చాడనీ. హత్య చేసేందుకు ఉపయోగపడే 'మూనల్'ను తన ఇంట్లోనుంచి తీసుకొని ఎలెన్‌రాయ్ గృహానికి సైకిల్‌మీద చేరామనీ, దానిని ఒక పొదచాటున వదిలేసి, తమ జాలిజోళ్లను అక్కడే వదిలేసి దుస్తులు మార్చుకొన్నామనీ చెప్పాడు రెండవ నిందితుడు తన కోటు పైజామా ధరించాడు. తను మాత్రం చొక్క డ్రాయరు ధరించాడు

ఇంటివెనుకనున్న కంచెదాటి స్నానాల గది కిటికి తెరిచి ఉండడంవల్ల తను అ కిటికీగుండా ఇంట్లోకి వ్రవేశించాడు అయితే ఎలెన్‌రాయ్ పడక గదికి తాళం వేసిఉంది. మరో తలుపుతెరిచి వరండాలోకి వ్రవేశించాడు అక్కడ బన్సీరాణి జర్నల్ విద్యార్థి ఉండటం గమనించాడు. బన్సీరాణి కారు మెయిన్‌రోడ్డుమీద వున్నది దానిలోకూడా స్థివిలువైనవస్తువు ఏమీ కనిపించలేదు అందువల్ల తిరిగివచ్చి, అతిథులు వెళ్ళిపోయేంతవరకు వేచి ఉన్నారు అయితే ఎలెన్‌రాయ్ పడక గది డ్రాయింగు గదులకు తాళాలు వేయడంవల్ల వారికి ఆశాభంగం కలిగింది అమె వ్రామకొంటూ కూర్చున్నది.

లోపలికి వ్రవేశించేందుకు మార్గం దొరకలేదు రెండవ నిందితుడు ఒక వన్నాగంపన్నాడు ఆ గదితలుపు వెనకాల అతను నక్కికూర్చున్నాడు తాను 'మేంసాహెబ్ తాల్వాలా' అని అరిచాడు ఎలెన్‌రాయ్ బయటికి వచ్చింది అమె బయటికి రాగానే రెండవ నిందితుడు తనచేతిలోని 'మూనల్'తో అమెనుకొట్టాడు అమె పడిపోయింది మళ్ళీకొట్టాడు లోపలికిలాగేసి, టేబిల్ గడ్డతోచుట్టేశాడు. అప్పటికి అమె మూలుగుతూనే ఉన్నది అందుకని మళ్ళీకొట్టాడు దాంతో అమె మరణించింది.

హత్య జరిగిన పిమ్మట, వారు తమ చేతులను కడిగేసుకొని 90 నిమిషాలు గదులన్నీ తిరిగి దొరికినంతవరకు సొమ్ము దొంగిలించారు. కాని వారు ఆశించినంతగా లభించలేదు. వెళ్లబోయే ముందు కర్టెన్లకు నిప్పంటించి వాటిని సోఫాపై విసిరేశారు. దుస్తులు మార్చుకొని తన ఇంట్లోనే ఆరాత్రి గడిపాడు. మరుసటిరోజు, తన రక్తమయమయిన చొక్కాను తగుల బెట్టేశాడు. మిగిలిన దస్తులను ఒక కాలవవద్ద ఉతికి, తన కోటును నాలుగు అణాలు ఇచ్చి ఇస్త్రీచేయించాడు

వారికి దొరికిందల్లా రు 487 లు నగదు. ఒక వెండిహారం, 2 చెవి కమ్మలు మొదలైనవి. మరుసటిరోజు వారొక హోటలుకు వెళ్ళి అక్కడ అధనాన్ని వంచుకొన్నారు తనకు రు 840 లు కొద్దిగా ఇతరఆస్తి లభించింది మిగిలింది రెండో నిందితుడు తీసుకొన్నాడు ఇతని వాగ్మూలం 25 అరటాపులున్నవి.

క్షయ రోగనివారణ వారోత్సవాలు

కాకినాడ ఫిబ్రవరి 12

క్షయ రోగనివారణ వారోత్సవ సందర్భంలో ఇటీవల పురపాలక సంఘ కార్యాలయంలో ఒక వ్రదర్శన ఏర్పాటు చేశారు ఈ సందర్భంలో శ్రీ సి. వివేకానందమూర్తి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది క్షయ రోగాన్ని గురించి, అది అంటువ్యాధిగా ఎలా వ్యాపించేది అనే సమాచారాన్ని డాక్టర్ యం. వల్లభరావు వివరించారు డాక్టర్ డి. సదాశివరావు యీ వ్యాధి ఎంతటి దారుణ పరిణామాలకు దారి తీసేది వివరించారు డాక్టర్ అబ్దుల్‌మని యీ వ్యాధి లక్షణాలను గురించి మాట్లాడారు

డాక్టర్ కె. గోపాలకృష్ణయ్యపై వ్రసంగాలను తెలుగులోకి అనువదించారు

డాక్టర్ పి యస్ రావు వందన సమర్పణ చేశారు.

సభానంతరం ఒక ఫిలిం కూడా వ్రదర్శించారు.

ఉపన్యసించడం ఒక లాంఛన క్రతువు

నాగపూరు, ఫిబ్రవరి 12

ఏ ఉత్సవ సందర్భంలోనైనా, ఏ కార్యక్రమ సందర్భంలోనైనా ఉపన్యసించడం ఈ యుగంలో ఒకతప్పనిసరిలాంఛనంగా పరిణమించిందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ గజేంద్ర గాడ్కర్ నిన్నను అన్నారు. "ఈ దేశంలో ఏ కార్యక్రమం కానివ్వండి, మరే సభ కానివ్వండి ఉపన్యాసాలన్నవి అప్పనివరిగా ఉంటాయి"అని ఆయన వివరించారు. తన గౌరవార్థం ఒక వత్రిక ఏర్పాటుచేసిన విందులో వ్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

శ్రీ గజేంద్ర గాడ్కర్ ఇదే సభలో ఒక న్యాయ శాస్త్ర విషయం మీద సుమారు 20 నిమిషాల పాటు వ్రసంగించారు.

గుప్త మంత్రివర్గం

శ్రీ కైలాస్ వ్రకాష్ సమర్థన

లక్నో, ఫిబ్రవరి 12

గవర్నరును అభినందించే తీర్మానాన్ని ఉత్తర వ్రదేశ్ విధాన సభ నాలుగు రోజుల చర్చ అనంతరం నోటి ఓటుతో ఆమోదించింది. విధాన సభలో రెండు అనధికార తీర్మానాలపై చర్చలు జరిగాయి గ్రామీణ వ్రాంతాలలోని రైతులకు పట్టాలిచ్చే తీర్మానాన్ని, బోధనా భాషగా మాతృభాషను వ్రవేశపెట్టే తీర్మానాన్ని విధానసభ చర్చించింది.

గవర్నరును అభినందించే తీర్మానంపై జరిగిన చర్చలో విధాన పరిషత్తులో సాంఘిక స్వపరిపాలన మంత్రి శ్రీ కైలాస్ వ్రకాష్ మాట్లాడుతూ గుప్త మంత్రివర్గాన్ని పూర్తిగా సమర్థించారు. శ్రీ గుప్త రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన ఆయన వ్రజాదరణ కోల్పోయాడని కాని ఆయన మంత్రి వర్గం వ్రజాస్వామ్య మంత్రివర్గం కాదని భావించటానికి గాని వీలులేదన్నారు

వ్రభుత్వ పక్షం విశ్వాసం లేకపోతే తను ఒక నిమిషంకూడా మంత్రిగా ఉండనని గుప్త ఇదివరకే వ్రకటించారని శ్రీ కైలాస్ వ్రకాష్ అన్నారు.

చిత్తూరు, నెల్లూరు జిల్లా గ్రామాలకు విద్యుచ్ఛక్తి

(ఆంధ్రభూమి వ్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 12

చిత్తూరు జిల్లా వాయల్పాడు తాలూకాలోని మహల్‌కు, తదితర గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తరింప చేయటానికి చీఫ్ ఇంజనీరు చేసిన వ్రతిపాదనలను ఆంధ్ర వ్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్థ ఆమోదించింది.

ఈ వ్రథకం క్రింద 3 పారిశ్రామిక కేంద్రాలకు. పొలాలకు. 75 ఇండ్లకు 16 వీధులకు విద్యుత్ సౌకర్యం లభిస్తుంది దీనికి రు. 8 80,100 లు ఖర్చవుతుంది

నెల్లూరు జిల్లాలోని రావూరు తాలూకాలో వున్న పెనుమర్తి గోనుపల్లి, రాంకూరు గ్రామాలకు కూడా ఇలాంటి వ్రథకాన్నే ఆమోదించారు. దీని వ్రకారం 76 గురిపొలాలకు 47 ఇండ్లకు విద్యుత్ సౌకర్యం లభిస్తుంది

భీమవరం

స్థానిక బుద్ధేంద్రియ ఆయుర్వేద వైద్యశాలలో గత 1 తేది ధన్వంతరి జయంతి జరిగింది శ్రీ బుద్ధరాజు నరసింహరాజు ధన్వంతరి పూజ చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభలో తాలూకా ఆయుర్వేద మండలి కార్యదర్శి శ్రీ రంగావీర్రాజు వ్రసంగించారు శ్రీ నాగఫణీశ్వరరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది

మహారాష్ట్ర వ్రభుత్వంతో అర్థికసంఘం చర్చలు

బొంబాయి, ఫిబ్రవరి 12

శ్రీ అశోక్‌కుమార్ చందా అధ్యక్షుడుగాగల అర్థికసంఘం నిన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై బి చావన్ అర్థికమంత్రి శ్రీ వంఖాడి లతో ఇష్టాగోష్ఠి సమావేశం జరిపింది సచివాలయంలో నాల్గుగంటలు జరిగిన యీ సమావేశంలో రాష్ట్ర వ్రభుత్వానికి కేంద్ర ఆర్థిక సహాయం మొదలైన విషయాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది

సహకార బ్యాంకు బంజనగర్ మాజీ మేనేజరు, కార్యదర్శి అరెస్టు

2 ఏండ్లక్రితం రూ. 31 వేలు కైంకర్యం చేసినందుకు

బర్హంపూరు, ఫిబ్రవరి 12

బంజనగర్ సహకార బ్యాంకు మాజీ మేనేజరు శ్రీ ధుకిష్యాం పట్నాయిక్‌ను యీనెల 9 న పోలీసులు నిర్బంధించారు అయన యీ బ్యాంకు మేనేజరుగా వున్న రోజులలో రు. 31 వేలు కైంకర్యం చేశాడనే నేరానికి అయనను పోలీసులు నిర్బంధించారు.

ఈ మొత్తం కైంకర్యం జరిగిందన్న సంగతి అధికార్లకు తెలిసినట్లు ఆచూకీ దొరకగానే ధుకిష్యాం పట్నాయక్ తన పదవిని చెప్పకుండా వదిలేసి పరారయిపోయినాడు

రెండు సంవత్సరాల తరువాత తనంతటతానే పోలీసులకు చిక్కిపోయినాడు.

ధుకిష్యాం పట్నాయక్ ఇచ్చిన వాగ్మూలంపై శ్రీ సోమనాథ్ అనే స్థానిక అడ్వకేటును కూడాపోలీసులు అరెస్టుచేశారు. ఈ అడ్వకేటు యీ బ్యాంకుకు కార్యదర్శి.

కేసు దర్యాప్తు జరుగుతోంది

(స్వ వి)

శ్రీ కాశీ కృష్ణమాచార్యకు సంస్కృత సామ్రాజ్యాభిషేకం

గుంటూరులో 15. 16 తేదీలలో

గుంటూరు, ఫిబ్రవరి 12

సుప్రసిద్ధ సంస్కృత పండితులైన శ్రీ కాశీకృష్ణమాచార్యకు సంస్కృత సామ్రాజ్యాభిషేకం యీ నెల 15,16 న జరుగుతుంది. ఈసభకు ఉత్తర వ్రదేశ్ గవర్నరు డాక్టరు బూర్గుల రామకృష్ణారావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, యీ సభకు వ్రారంభోత్సవం చేస్తారు. శ్రీ గిలూరి చంద్రమౌళి కాశీకృష్ణమాచార్యగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు.

ఆంధ్ర వ్రదేశ్‌లోని సుప్రసిద్ధ పండితులంతా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

క్రమశిక్షణ చర్యలకు మాజీ మంత్రి వరీయుల సంసిద్ధత.

లక్నో, ఫిబ్రవరి 12

గవర్నరు వ్రసంగానికి హాజరుకాని మాజీ మంత్రిసర్దీయులంతా కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వైఖరి ఎలా ఉంటుందో చూడాలని నిరీక్షిస్తున్నారు అధిష్ఠానవర్గం వైఖరి బయటపడితేనే కాని, వీరు తమ భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించుకోలేరు

తమ చర్య క్రమ శిక్షణకు విరుద్ధంగా లేదని మాజీ మంత్రివర్గీయుల వివరణ కర్త ఒకరన్నారు శ్రీ గుప్త ఉభయవర్గాల మధ్య రాజీ కుదర్చలేకపోయినాడనీ, రాష్ట్రంలో బాలా దురవ్రపరిస్థితి ఏర్పడిందనీ అధిష్ఠాన వర్గానికి తెలియ చేసేందుకే తాము గవర్నరు వ్రసంగానికి హాజరు కాలేదని అతనన్నారు.

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తమపై ఎలాంటి క్రమ శిక్షణ చర్య తీసుకోదనే మాజీ మంత్రివర్గీయులు విశ్వసిస్తున్నారు ఒకవేళ క్రమ శిక్షణ చర్య తీసుకొంటే దానికి యీ వర్గాలు సిద్ధంగానే ఉనట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ఉస్మానియా స్టాంపు కాగితాల రద్దు

(ఆంధ్రభూమి వ్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 11

1956 ఆంధ్ర న్యాయస్థానాల రుసుము, భూవాల మదింపు చట్టం క్రింద చెల్లించవలసిన స్టాంపులు ఉస్మానియా పిక్కాలో వ్రస్తుతం అమలులో

జాతివివక్షణే అమెరికా పట్ల ఆఫ్రికనుల అనుమాన కారణం

(o)

16 ఆఫ్రికాదేశాలలో పర్యటించిన ముగ్గురు అమెరిక సెనేటర్ల నివేదిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 12

అమెరికా - ఆఫ్రికాలమధ్య సామరస్యం ఏర్పడకుండా ఉండటానికి జాతి వివక్షే కారణమని, ముగ్గురు సెనేటర్లు విదేశాంగ సంబంధాల సంఘానికి పంపిన నివేదికలో పేర్కొన్నారు.

గత నవంబరు, డిసెంబరులలో వీరు 16 ఆఫ్రికాదేశాలలో పర్యటించారు అమెరికా పట్ల ఆఫ్రికా ప్రజల సానుభూతి సంపాదించడం చాలా కష్టతరమైన పని అని వీరన్నారు ఐక్యరాజ్య సమితిలో, ఆఫ్రికా అశయాలపట్ల అమెరికా అవలంబించిన వైఖరివల్ల అమెరికా పట్ల ఆఫ్రికా ప్రజలు సానుభూతి కోల్పోయారని యీ సెనేటర్లు అన్నారు అల్జీరియాపై అమెరికా వైఖరి ముఖ్యంగా ఇలాంటి అపనమ్మకం ఏర్పడేందుకు కారణమైనదన్నారు వలసదేశాల సమస్యలపై వోటింగు వచ్చినప్పుడల్లా అమెరికా వైఖరి సందేహాలకు తావుచ్చిందన్నారు

ఈ ముగురు సెనేటర్లతో పాటు అమెరికా అధ్యక్షుడు జాన్ కెన్నెడి సోదరుడు ఎడ్వర్డుకూడా పర్యటించాడు గత డిసెంబరు 14న సమితిలో వలస రాజ్యతత్వాన్ని ఖండిస్తూ వ్యతిపాదించిన తీర్మానం సందర్భంలో అమెరికా హాజరు కాకుండా తప్పించుకోవడాన్ని కూడా వీరు విమర్శించారు.

శ్వేతజాతులపట్ల అభిమానం

ఇతర కారణాలను కూడా ప్రస్తావించి దక్షిణాఫ్రికాలోను, ఇతర ప్రాంతాలలోనుఅమెరికాలోనివ్యక్తులు పెట్టుబడి పెట్టిన మొత్తమంతా శ్వేతజాతుల వారు నివసించే ప్రాంతాలలోనే పెట్టుబడి పెట్టారనీ, ఇవి పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతాలు కావడంవల్ల వారిని ఆకర్షించిన మాట వాస్తవమే అయినా, ఇది కూడా ఆఫ్రికా ప్రజలకు అమెరికాపట్ల అవిశ్వాసం ఏర్పడటానికి ఒక కారణమన్నారు

పరస్పర రక్షణ

పరస్పర రక్షణ కార్యక్రమాల క్రింద గత కొన్ని సంవత్సరాల నుంచీ అమెరికా వెచ్చిస్తున్న ధనంలో మూడింట రెండు వంతులు అమెరికా రక్షణ స్థావరాలున్న ఉత్తర ఆఫ్రికాదేశాలకే చెందుతున్నాయనీ వారన్నారు

అమెరికా సమస్యలను అర్థం చేసుకొని సానుభూతి కలిగియున్నవారు కూడా అమెరికాలోవున్న జాతివిద్వేషాన్ని సల్లజాతులపట్ల జరుగుతున్న దౌర్జన్యాన్ని చూసి సహించలేకపోతున్నారని కూడా వారానివేదికలో పేర్కొన్నారు.

కెన్యాట్టాను జోమో కెన్యాటాను విడుదలచేసి ఆయనను ప్రధాన మంత్రిగా చేయాలనే భావం కెన్యాలో ఉన్నదన్నారు.

టాంగన్యాకా: యీ దేశం నిరుటి నుంచీ స్వాతంత్ర్యంకొనం పోరాటం సాగిస్తూనే ఉన్నదన్నారు.

రోడీషియా, న్యాసాలాండ్: ఇది చాలా క్లిష్టమైన ప్రాంతమన్నారు ఆఫ్రికా జాతుల వారందరికీ అధికారం సంక్రమించేట్లుగా చేయకపోతే యీ ప్రాంతంలో దౌర్జన్యము, అరాజకము నిరంతరంగా కొనసాగుతాయన్నారు.

నైగీరియాను ఇక్కడ అమెరికా పెట్టుబడిపెట్టి యీ దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేట్లుచేసి, ప్రజల జీవన ప్రమాణాన్ని పెంపొందించాలన్నారు

ఘనాను ప్రస్తావించి ప్రస్తుతం అమెరికా - ఘనాలమధ్య బెడిసిఉన్న సంబంధాలను చక్కబరచు కొనేందుకు ప్రయత్నించాలన్నారు

కాంగో: పాట్రిస్ లుముంబాను కల్నల్ మొబుటూతన సైనికబలంతో పడగొట్టడం పట్ల ఆఫ్రికా జాతీయ నాయకులంతా ఆందోళన చెందారనీ తమస్థితికూడా ఇలాగే అవుతుందేమోనని వీరు భయపడ్డారనీ అన్నారు కాంగో సమస్యవల్ల సమితి ప్రతిష్ఠకే భంగం కలిగిందన్నారు. దీనివల్ల సమితికి ఇంకా ఎక్కువ ప్రమాదం ఉన్నదన్నారు.

గినియాను ప్రస్తావించి, అమెరికా వీరి సమస్యలను అర్థం చేసుకోనందుకు సెకుతోర్ ఆందోళన చెందాడనీ, సామ్రాజ్య తత్వాన్ని విదేశీయులకు బదినీ రూపు మాపమే గినియాలక్ష్యమనీ, ఆఫ్రికాలోని తీవ్ర జాతీయ వాదులకు ప్రోత్సాహం ఇవ్వటమే వారి అభిమతమనీ, స్వదేశంలో జాతీయ ఐకమత్యాన్ని నెలకొల్పుకొనేందుకు ప్రేంచి వారిపట్ల విద్వేష ప్రచారం చేస్తున్నారని అన్నాడు.

మొరాకో; ఇక్కడ కొద్దిగా ఆర్థికాభివృద్ధి జరిగింది అంతరంగిక క్లిష్టపరిస్థితులనుంచీ తన దృష్టిని మరల్చి విదేశవ్యవహారాలలో లిబియా చాలా బీద దేశం అయినా, ఇది స్వతంత్ర దేశంగా ఉండటం అవసరం

మాలి; ఇది ఘనా గినియాల వంటిదే ఎక్కువగా సోషియల్ కూటమిపై ఆధారపడుతూ ఎటూ చేరకుండా ఉంది

కోలారు గనుల పురోగమనం

మైసూరు మంత్రి ఉద్ఘాటన

కోలారు ఫిబ్రవరి 12

కోలారు బంగారు గనులను జాతీయం చేసినప్పటి నుండి సాధించిన ఫలితాలు పురోభివృద్ధినే సూచిస్తున్నాయని మైసూరు న్యాయ కార్మిక శాఖల మంత్రి శ్రీ టి సుబ్రమణ్య నేడిక్కడ ఉద్ఘాటించారు

గనుల వార్షిక దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ సుబ్రమణ్య కొత్త బంగారు చాలులను కనుగొనకపోతే, ఈ గనులను మూయవలసి వస్తుందనే వార్తలు "సత్యదూరాలని" తెలియజేశారు

నూతన పంచాయతీ భవనం

==*==

శ్రీ యార్లగడ్డ శివరామ ప్రసాద్‌చే ప్రారంభోత్సవం

మచిలీపట్నం, ఫిబ్రవరి 12

కృష్ణా జిల్లా పరిషత్తు అధ్యక్షులు, శాసనసభ్యులు శ్రీ వై యస్ ఆర్ శివరామ ప్రసాద్ బుధవారం గత మంగళవారం ఇక్కడికి 40 మైళ్ళ దూరంలో ఉన్న ఏటమొగ్గ గ్రామంలో నూతన పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు

అయిదు వేల రూపాయల ఖర్చుతో గ్రామస్థులే ఈ భవనాన్ని నిర్మించారు

శాసన సభ్యులు శ్రీ యమ్ రాజేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మండల వెంకటస్వామి అతిథులకు సభ్యులకు స్వాగతం చెప్పారు

శ్రీ పి బసవయ్య శ్రీ శివరామ ప్రసాద్‌కు సన్మాన పత్రం సమర్పించారు

శ్రీ శివరామ ప్రసాద్ ప్రసంగిస్తూ సైనిక గాయకులు కొందరు అవనిగడ్డ సమితి కార్యకలాపాల నిర్వహణలో సహకరించటం లేదని ఎన్నికల తగాదాలను, విస్మరించి సంఘటితంగా కృషి చేయాలని కోరారు

ఆ తరువాత రామచంద్రాపురం పంచాయతీ గ్రంథాలయానికి వారు ప్రారంభోత్సవం చేశారు

రసాయనికఎరువుల సరఫరాలో అక్రమాలు

హైదరాబాదు ఫిబ్రవరి 12

రసాయనిక ఎరువుల కల్తీని, వాటి అక్రమ రవాణాను అదుపులోపెట్టే విషయం వ్యవసాయ శాఖాధికారులకు ప్రధానసమస్య ఐపోయింది

కల్తీ విషయమై అనేక ఆరోపణలు అందాయి వెంటనే ఈ అచారాన్ని నిలుపాలని అభ్యర్థిస్తూ ప్రజలు అనేకసార్లు అభ్యర్థించారు

ప్రస్తుతం వ్యవసాయ శాఖకు చెందిన ఇనస్పెక్టర్లు రసాయనిక ఎరువుల 'మాసర'లను తీసుకుని విచారనకు పంపిస్తున్నారు 1960 లో ఇలాంటి 140 మాసరలను విచారనకై పంపించడం జరిగింది.

రసాయనిక ఎరువుల కంట్రోలు ఉత్తరువు 20 (1)వ విభాగం క్రింద అనేక సందర్భాలలో నాసిరకం సరకును అమ్మజేయడం జరిగింది అయితే ఎరువుల అంతర్రాష్ట్రీయ రవాణాపై ఎలాంటి నిర్బంధాలు లేనందున శిక్షలు వేయడం సాధ్యపడలేదు భారత ప్రభుత్వం ఈమధ్య రసాయనిక ఎరువుల అంతర్రాష్ట్రీయ రవాణాపై నిర్బంధాలు విధించింది అయితే ఎరువుల అక్రమరవాణాను అదుపు చేయడంలో ఈ విధానం అత్యంత జాప్యంగా అమలు జరుగుతుంది

రసాయనిక ఎరువులకు సంబంధించి నేరాలు చేసేవారిని శిక్షించడం ఫలవంతంగా జరగాలంటే ఎరువుల కంట్రోలు ఉత్తరువును తదనుగుణంగా సవరించవలసి ఉంటుంది

1960 లో ఎరువుల సరఫరాకు మంజూరుచేసిన లైసెన్సులు కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, నిజామాబాదు జిల్లాలలో అధికంగా ఉన్నాయి

మాసర తీసుకొని పంపే జిల్లా వ్యవసాయ శాఖాధికారులకు అధిక మొత్తంలో అలాంటి మాసరలను పంపించాలని ఆదేశించారు.

శ్రీ కఱవలపల్లికి ఏలూరులో సన్మానం

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, ఫిబ్రవరి 12

స్థానిక సాహిత్యమండలి కార్యాలయంలో శ్రీ పి వీరభద్రేశ్వరావు గారి అధ్యక్షతను శ్రీ కలువలపల్లిను బ్రహ్మణ్యంగారి గౌరవార్థం జరిగిన సమావేశంలో వారికి దుశ్శాలువలు బహుకరించారు జిల్లా కోర్టులో మినిస్టీరియల్ జ్యూడిషియల్ సబార్డినేట్‌గా పీరు ఉద్యోగ విరమణ చేశారు కనుక, కవిగా ఇక తమ ప్రతిభను చూపడానికి ఎంతో చక్కటి అవకాశం కల్గిందని అధ్యక్షులు అన్నారు. శ్రీ యుతులు డాక్టర్ శంకర శ్రీ రామరావు, వి. నాగభూషణం, నోరి రామశర్మ గార్లు సుబ్రహ్మణ్యంగారి ప్రతిభా విశేషాలను శ్లాఘించారు శ్రీ దుగ్గిరాల సత్యనారాయణగారు వందన సమర్పణ చేశారు. రాజ్య శ్రీ నాట్యమండలి వారు "వరవిక్రయం" లోని కొన్ని దృశ్యాలు ప్రదర్శించారు.

శ్రీ తెన్నేటి పర్యటన

ప్రజాపార్టి అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాదం మార్చి 8 నుండి 17

పంజాబ్ గ్రామంలో భూటాన్ మహారాజా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

భూటాన్ మహారాజా నేడు పంజాబ్‌లోని బల్రాబ్‌గరా సమాజాభివృద్ధి కేంద్రానికి చెందిన ఒక చిన్న గ్రామాన్ని సందర్శించినవుడుమార్పు చెందుతున్న భూమిణ భారతావనిని అవలోకించగలిగారు

భూటాన్ మహారాజా, భూటాన్ ప్రధానమంత్రి శ్రీ జగ్మిదోర్జియా గ్రామానికి పచ్చినప్పుడు గ్రామస్థులు ఎంతో ఘనంగా స్వాగతమిచ్చి త్రాగడానికి చెరుకుదన మిచారు

మహారాజాకు గ్రామస్థులు చేసిన సన్మానసభలో గురుగాన్ జిల్లా డిప్యూటి కమిషనర్ అయన కొక బట్టతలపాగాను బహూకరించారు మహారాజా ప్రజల హర్షధ్వానాల మధ్య దానిని ధరించారు

తనకు జరిపిన సన్మానానికి సమాధానమిస్తూ భూటాన్ మహారాజా "భారత - భూటాన్‌లు పురాతన మిత్రులు మన ఈ మైత్రి మరింత దృఢతరమౌతున్నది" అన్నారు శ్రీ మహారాజా హిందీలో మాట్లాడుతూ "ఎన్నో సంవత్సరాలనుండి భూటాన్ భారతదేశాలమధ్య నిరంతరాయంగా వాణిజ్య, వ్యాపారాలు కొనసాగుతున్నవి మతానికి సంబంధించినంతవరకు కూడా యీ రెండు దేశాలు సన్నిహితంగా ఉంటున్నవి" అని అన్నారు

మొదట్లో మహారాజా గ్రామీణ వైద్యాలయాన్ని సందర్శించారు

జబల్పూర్‌లో తిరిగి మామూలు పరిస్థితి

జబల్‌పూర్ ఫిబ్రవరి 12

నేడు జబల్‌పూర్‌లోను పరిసర నగరాలల్లోనుపరిస్థితి ప్రశాంతంగానే వున్నటు తెలుస్తున్నది

ఈ రోజు కర్ఫ్యూ నిబంధనలు సడలించడంతోనేప్రజలు దైనిక చర్యలు మామూలుగనే జరుపుకుంటున్నారు అనేక దుకాణాలను తెరిచారు ప్రజలు స్వేచ్ఛగా తమ పనులను చూచుకుంటున్నారు

గత 7 వ తేదీన అగ్నిప్రమాదానికి లోనైన ప్రాంతాలలో గృహాలను వదలి పోయిన కుటుంబాలు నేడు తిరిగి వచ్చాయి ఈ అగ్నిప్రమాదాల నిలువనీడ లేకుండా పోయిన వారికిఅధికారులు ఆహారపదార్థాలను ఉచితంగా పంచి పెడుతున్నారు

ఈ రాత్రి నిడుదల చేసిన అధికార ప్రకటనలో ఈ విధంగా ఉంది

నగర జీవితం మామూలుగనే సాగిపోతున్నది

కొందరు దుండగీడులు జరిపిన రెండు దుస్సంఘటనలు తప్పితే ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరుగలేదు ఇందులో ఒకటి హత్య ఈ నేరం క్రింద ఇద్దరిని నిర్బంధించారు ఇంకో చోట జరిగిన సంఘటనలో ఒకరిజాలో పోతున్న ఇద్దరిని ఎవరో కొట్టి వారిని దోచుకొన్నారు"

గత 10వ తేదీన ఇక్కడ 11 మైళ్ళ దూరంలోవున్న సరూపగ్రామంలో ఒక విచారకర సంఘటన జరిగింది హతులకు హంతకులకు మధ్య చెలరేగిన తీవ్రమైనపగ కారణంగా కొట్టాటజరిగింగి 15మంది దుస్సంఘటనలో చనిపోయారు అనుమానంక్రింద పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు"

"నగరంలో పూర్తిగా ప్రశాంత పరిస్థితిని నెలకొల్పడానికి ముందు జాగ్రత్తగా రాత్రులందు కర్ఫ్యూ నమలు పరుస్తారు నేరస్తుల పట్ల పోలీసులు తీవ్రంగా వ్యవహరిస్తున్నారు ఈ విషయంలో ప్రజలంతా పోలీసులతో సహకరించి నేరస్తులను పట్టిచ్చాలి"

కమ్యూనిస్టు శాసనసభ్యుల ప్రకటన

జబల్‌పూర్ సంఘటనలను వెన్వెంటనే దర్యాప్తుచెయ్యాలి అన్ని రాజకీయపక్షాలు, సాంఘిక కార్యకర్తలు సాంఘిక వ్యతిరేకశక్తులను ధైర్యంగా యెదుర్కొని, వదంతులను ఖండించి మామూలు పరిస్థితులు ఏర్పడేటు చూడాలని నేడు మధ్య ప్రదేశ్ కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ హెూమిదాజ, సర్వాటి విజ్ఞప్తి చేశారు

జలంధర్‌లో నెహ్రూకు స్వాగతం

జలంధర్, ఫిబ్రవరి 12

ఒకరోజుపాటు ఇక్కడ గడపడానికి వచ్చిన ప్రధాని నెహ్రూకు ప్రజలు నేడు ఘనస్వాగతమిచ్చారు ప్రధానివెంట శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ డెబర్‌లు వచ్చారు ప్రధాని నెహ్రూ విమానం నేటి ఉదయం 10 40 గంటలకు ఆదంపూర్ విమానాశ్రయం చేరినది ముఖ్యమంత్రి శ్రీ కైరాన్, పి సి సి అధ్యక్షుడు దర్బారాసింగ్ ప్రభృతులు ప్రధానికి విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు

ప్రధాని విమానాశ్రయంనుంచి బాల్సా కళాశాలకు వెడుతుండగా దారిపొడవునా వేలాది ప్రజలు ఆయనకు ఘనస్వాగత మిచ్చారు బాల్సా కళాశాల ఆవరణలో ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుల, కార్యదర్శుల సమావేశం జరుగుతున్నది కళాశాల ఆవరణలో కళాశాల యన్ సి సి దళం ఇచ్చిన గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు

వాణిజ్య పంటల అభివృద్ధి పథకాలు

(o)

త్వరలో కేంద్ర ప్రణాళికసంఘం పరిశీలన

బొంబాయి, ఫిబ్రవరి 12

తృతీయ ప్రణాళికా కాలంలో వాణిజ్య పంటల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పథకాలను 1961-62 పంట కాలానికి ప్రవృత్తి దరల విధానాన్ని ఈ నెల 25 వ తేదీనుంచి సమావేశమయ్యే కేంద్ర ప్రణాళిక సంఘం పరిశీలిస్తుంది.

ఈ సమావేశానికి కేంద్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి. శంకర్ అధ్యక్షత వహిస్తారు. తృతీయ ప్రణాళికలో ప్రవృత్తిపంట లక్ష్యాలు, 1960-61 లో విస్తరణ పథకాలు సాధించిన అభివృద్ధి మొదలైన విషయాలు కూడా ఈ సమావేశంలో పరిశీలనకు వస్తాయి. వ్యవసాయ పరిశోధనా విషయాల ఉపసంఘంనివేదిక, సాంకేతికవిషయాల ఉపసంఘం నివేదికవాణిజ్య పంటల అభివృద్ధికి సంబంధించిన పథకాలు

హైదరాబాదు పురపాలకసంఘం ప్రత్యేక సమితుల ఎన్నిక

హైదరాబాదు, ఫిబ్రవరి 12

హైదరాబాదు పురపాలక సంఘ ప్రత్యేక సమితుల ఎన్నిక 10, 11 తేదీలలో ఏకగ్రీవంగా జరిగింది.

లైసెన్సు, మార్కెట్లు, చౌకదుకాణాల ప్రత్యేకసమితి: శ్రీ రాజలింగయ్య అధ్యక్షులు, శ్రీ బలరాం ఉపాధ్యక్షులు.

న్యాయ కార్మిక ప్రత్యేక సమితి: శ్రీ కె. వి. పండరినాథ్ అధ్యక్షులు: శ్రీ గులాం యజ్దానీ ఉపాధ్యక్షులు.

పథకాలు, ప్రణాళికల అమలు ప్రత్యేక సంఘం: శ్రీ ఎస్. ఎమ్. జిలానీ అధ్యక్షుడు, శ్రీ కె. వి. నరసింహాచార్యులు ఉపాధ్యక్షులు.

ఆరోగ్యసమితి: శ్రీమతి రాణీ కుముదినీదేవి అధ్యక్షులు; శ్రీమతి కున్వర్ రాణి ఉపాధ్యక్షులు.

సమన్వయం, పరిపాలనా ప్రత్యేక సమితి: శ్రీ మహేంద్రజీ అధ్యక్షులు;

పురోగమన పథంలో స్వతంత్ర భారత్

(o)

ప్రధాని నెహ్రూ ప్రసంగం

[1 వ పేజీ తరువాయి]

భారీ పరిశ్రమలు

భారతదేశం తన భారీ పరిశ్రమలను అభివృద్ధి పరచుకొనవలసి ఉన్నదనీ ఉక్కు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి నుకూడా అధికం చెయ్యవలసి ఉంటుందని అయన అన్నారు మన రక్షణావసరాలను తీర్చడానికి అనుగుణంగా రక్షణ పరిశ్రమలనుకూడా అభివృద్ధిచేయవలసి ఉంటుందని అయన అన్నారు రక్షణావసరాలకు ఇతరులపై ఆధారపడితే మన స్వాతంత్ర్యానికే ముప్పు రావచ్చని అయన వివరించారు

దితీయ ప్రణాళిక పూర్తికావడంతో ఉక్కు ఉత్పత్తి చెప్పుకొనదగినంతగా అధికం కాగలదనీ తృతీయ ప్రణాళికలో 4 వ ఉక్కు కర్మాగారం కూడా ప్రారంభం కావడంతో దేశపు ఆర్థికవ్యవస్థ బలపడడమేకాక అనేకమందికి ఉద్యోగాలు కూడా లభించగలవని అయన అన్నారు

పంజాబ్ భాషా సమస్య

పంజాబీసుబా సమస్య కవయం అయన ప్రస్తావించకపోయినా పంజాబీ భాషా వివాదాన్నిమాత్రం అయన ప్రస్తావించారు ఈ వివాదం తనకుచాలాఆశ్చర్యాన్ని కలిగించిందనీపంజాబ్‌లోఎక్కువప్రచారంఉండి అధిక సంఖ్యాకులకు అర్థమయ్యేది పంజాబీభాషయేననీ, ఈ విషయం అందరికీ తెలిసినదేనని అయన వివరించారు రాష్ట్రంలోనికొన్నిప్రాంతాలలో హిందీకూడా వాడుకలో ఉన్న భాషఅని అయన అన్నారు అనలు ఈ రెండు భాషలమధ్య వివాదం ఎందుకువచ్చిందో తనకు అరం కావటంలేదనీ హిందీభాషా ప్రాంతాలలో కూడా పంజాబీ భాష ప్రజలకు అర్థమౌతుందని అయన వివరించారు

తన చిన్నతనంలో ఉత్తర ప్రదేశ్‌లో హిందీ, ఉర్దూలమధ్య ఇటువంటి వివాదమే సంభవించిందనీ ఇటువంటి వివాదాలవల్ల ఏ భాషనూ అభివృద్ధి పరచడం సాధ్యంకాదనీ అయన అన్నారు రాజ్యాంగంలో 14 భాషలను జాతీయ భాషలుగా గుర్తించడం జరిగిందనీ, వాటిలో హిందీ ఉర్దూ, పంజాబీలుకూడా ఉన్నాయనీ వీటన్నింటినీ అభివృద్ధి పరచవలసి వదేనని అన్నారు. భాషా సంబంధమైన వివాదాలు ఘర్షణకు దారితీయరాదని అయన సలహా ఇచ్చారు హిందీ, పంజాబీ భాషలు రెండింటినీ ప్రోత్సహించి, అభివృద్ధి పరచవలసిందేనని అయన అన్నారు ఈ భాషా సమస్యను గురించి తాను అధికంగా ప్రస్తావించ దలచుకొనలేదనీ, ప్రజలు బిలవ విషయాలపై దృష్టిని కేంద్రీకరిస్తున్నారా పెద్ద విషయాలను గురించి ఆలోచిస్తున్నారా అన్న సమస్యనే ప్రపంచం కనిపెట్టి చూస్తుందని అయన అన్నారు

ట్రాంబే రియాక్టరు

ట్రాంబే ప్రాంతంలో నెలకొల్పిన అణురియాక్టరు విషయం అయన ప్రస్తావించి ఈ రియాక్టరు జాతీయ భారతావనికి చిహ్నమని అభివరించారు ఈ రియాక్టరు పూర్తికావడంవల్ల అణుశక్తి పనియోగింలో పరిశోధనలు జరుపుతున్న 56 ప్రపంచ రాజ్యాలకారకు ఇండియాకూడా చేరగలిగినదని అయన అన్నారు అణుశక్తిని విధ్వంసానికి వినియోగించరాదన్నదే ఇండియా తిరుగులేని నిశ్చయమనీ, ఈ శక్తిని వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తిని పెంపు చెయ్యడానికి మాత్రమే ఉపయోగించగలమనీ అయన స్పష్టం చేశారు దేశాభివృద్ధికి వివిధ రంగాలలో సుశిక్షితులైన సిబ్బంది అవసరమని అయన వివరించు, ఉన్నత సాంకేతిక విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.

సహకారకృషి సమైక్యతలవల్లనే 40 కోట్ల ప్రజలను పునరుద్ధరించే మహత్తర కృషి సఫలం కాగలదన్న విషయం విస్మరించరాదని అయన అన్నారు.

కుల, మత, ప్రాంతాల ప్రసక్తి లేకుండా అందరూ సమానావకాశాలు గల భారత పౌరులేననీ, విదేశాలకు వెళ్ళినప్పుడు మనలను భారతీయులుగానే సాదరస్వాగతాన్ని పొందుతాముకాని, మన మత, భాషా, ప్రాంతాల ప్రసక్తిని ఎవరూ తేరనీ అయన అన్నారు.

పంచాయతీ రాజ్యవ్యవస్థను అయన ప్రస్తావించి దీనివల్లగ్రామీణ ప్రాంతాల ప్రజలకు పరిపాలనలో పాలు పంచుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. దీనివల్ల ప్రజలలో ఆత్మవిశ్వాసం పెంపొందడమేకాక ప్రజాస్వామ్యం పునాదులు బలపడగలవని అయన అన్నారు.

దారిద్ర్య నిర్మూలన

దారిద్ర్యంపై మనం బ్రహ్మాండమైన యుద్ధాన్ని ప్రకటించవలసి ఉంటుందనీ, దీనినిసమిష్టిప్రాతిపదికపైమాత్రమేనిర్వర్తించగలమని దీనికిగాను ప్రజలలో జాతీయ భావం పెంపొందడం అవసరమని అయన అన్నారు దేశ ప్రజలంతా ఒకే కుటుంబంగా భావించి మెలగాలనీ, ఈ మహత్తర పోరాటంలో కుల, మత తత్వాల ప్రసక్తి ఉండరాదనీ అయన అన్నారు సంకుచిత భావాలనుఅయన తీవ్రంగా నిరసించి గత కొలది సంవత్సరాలలో భారత దేశం సాధించినఅభివృద్ధిని ప్రస్తావించి ఈ అభివృద్ధిని విదేశీయులు కూడాప్రశంసించారని అన్నారు

కొలానుగుణ్యత

మారిపోతున్న పరిస్థితులలో సమంగా మారనందువలనే భారతదేశం గతంలో దెబ్బతిన్నదనీ, కాలానుగుణ్యంగా మారడమే కాక కాలానికి ముందు నడవాలనీ అయన అన్నారు దేశ విభజన సమయంలో ఉత్పన్నమైన సమస్యలను సాహసంతో ఎదుర్కొన్న పంజాబ్ ప్రజలను అయన అభినందించారు

పట్టుపరుగులలో నూతన రకాలు

(o)

కనుగొన్నవారికి బహుమతులు

హైదరాబాదు, ఫిబ్రవరి 12

మలబరీ, సిల్కు పురుగుల మంచి రకాలను తయారుచేసేవారికి నగదు బహుమతులు, పతకాలు ప్రదానం చేయడానికి కేంద్ర సిల్కు బోర్డు నిశ్చయించింది

మొత్తం రు 2500ల ఏడు బహుమతులు. రు 200లవిలువైనపతకాలు బహూకరిస్తారు.

ప్రత్యక్షంగా పరిశోధన చేసేవారికి, సాంకేతిజ్ఞులకు,పట్టుపురుగుల పోషణకర్తలకు మాత్రమే ఈ బహుమతులిస్తారు ఈ బహుమతులకోసం ప్రవేశపత్రాలు పంపగోరేవారు తాము ప్రత్యక్షంగా ప్రయోగంజరిపి ఈ క్రొత్తరకాలను కనుకున్నవారై ఉండాలి ప్రవేశపత్రాలను రాష్ట్ర ప్రభుత్వంద్వారా పంపాలి ఆఖరు తేదీ ఫిబ్రవరి 28 దీనికి సంబంధించిన వివరాలు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల (పట్టుపరిశ్రమ) శాఖకుగాని, కేంద్ర సిల్కుబోర్డు, బొంబాయిగాని వ్రాసి తెలుసుకోవచ్చు.

రక్షణ శాఖ ఫ్యాక్టరీలలో రెట్టింపు ఉత్పత్తి

:(o):

రక్షణ మంత్రి మీనన్ ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 12.

రక్షణ శాఖ ఫ్యాక్టరీలలో 1956-59 సంవత్సరం ఉత్పత్తితో పోల్చి చూసినప్పుడు ఈ సంవత్సరం ఉత్పత్తి రెట్టింపు కాగలదని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడిక్కడ అన్నారు.

1956-57 లో రక్షణ శాఖ కర్మాగారాలలో 14 కోట్ల రూపాయల వస్తువులు ఉత్పత్తి అయినవి ఇషాపూర్‌లో ఒక ఉక్కు కొలిమికి ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో ఉపన్యసిస్తూ అయన పైవిధంగా అన్నారు.

డమ్ డమ్ విమానాశ్రయంలో శ్రీ మీనన్‌కు ప్రాంతీయ సేనాని జనరల్ యస్ పి. మిశ్రా, రక్షణ శాఖ కర్మాగారాల డైరక్టర్ జనరల్ యస్ పి సహానే ప్రభృతులు అయనకు స్వాగత మిచ్చారు

రక్షణ శాఖ కర్మాగారంలో ఈ కొలిమి నిర్మాణానికి కారకులైన సిబ్బందిని శ్రీ మీనన్ అభినందించారు దేశంలోని ఉక్కు ఫ్యాక్టరీల ఉత్పత్తిని 2 3 రెట్లు చెయ్యాలన్నది ప్రభుత్వ సంకల్పమనీ ఈ కీలక పరిశ్రమలో ఉత్పత్తి అంచనాలను అధిగమించగలదని అయన అన్నారు దేశ ఆర్థికాభివృద్ధికి పరిశ్రమల అభివృద్ధి అత్యవసరమని అయన వివరించి అధికోత్పత్తి పట్ల, నాణ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని అయన అన్నారు. నిపుణులైన కార్మికులు లేనిదే భారీ పరిశ్రమలను స్థాపించడం వల్ల ప్రయోజనం లేదని అయన వివరించి, ఈ విషయంలో రక్షణ శాఖ సిబ్బంది, యజమానుల మధ్య కానవస్తున్న సహకారాన్ని అయన అభినందించారు గత కొలది సంవత్సరాలలో ఈ కర్మాగారాలలోని సిబ్బంది పరిస్థితి చాలా మెరుగుపడినదని అయన అన్నారు దేశాభివృద్ధికిగాను అంతా ఏకకుటుంబీకుల వలె మెలగాలని అయన వివరించారు.

అభినవ కౌరవులు

జబ్బల్‌పూర్, ఫిబ్రవరి 12

ఇక్కడికి ఏడు మైళ్ళ దూరంలో ఉన్న గుగవాన్ అనే గ్రామంలోని ఒక యింటికి కొందరు దుండగులు జాళంచేసి నిప్పు అంటించటంవల్ల, అయింటిలో వున్న నలుగురు మరణించినట్లు తెలుస్తోంది.

నెహ్రూ ఉద్బోధ

ఒకటో పేజీ తరువాయి

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష కార్యదర్శుల రహస్య సమావేశంలో ప్రసంగిస్తూ అయన పైవిధంగా అన్నారు సంఘలో గోచరిస్తున్న ముఠాతత్వం పల్లి కలిగే ప్రమాదాలను గురించి అయన కాంగ్రెసువాదులను హెచ్చరించారు. కాంగ్రెస్ సంస్థలపట్ల అయన సంపూర్ణాన్ని వెల్లడించినా, కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్‌లో తల ఎత్తుతున్న ముఠాతత్వాన్ని గురించి ఆందోళన వ్యక్తం చేశారట ముఠాతత్వాలవల్ల కాంగ్రెస్ వాదుల సంస్థ వ్యవహారాలు, విధానాలు కార్యక్రమాలపట్ల తగినంత శ్రద్ధను కనపరచలేక పోతున్నారని అయన అన్నారట. మానవునిలో ఉత్తమత్వాన్ని ఎన్నికలు వెలికితీసుకొని రాలేవు కనుక ఎన్నికలంటే తనకు ఇష్టంలేదనీ, అయినా అవి ప్రజాస్వామ్య యంత్రాంగంలో విడదీయరాని భాగాలు కనుక వీటిని ఎదుర్కొనక తప్పదనీ అయనఅన్నారట. కాంగ్రెస్ సంస భారతదేశానికి, యీ దేశపు మంచి, చెడులకు ప్రతిబింబంవంటిదని అయన వర్ణించారట. ఎన్నికలలో తన పాత్రను అయన ప్రస్తావించి సాధారణంగా కాంగ్రెస్ సిద్ధాంతాల పట్ల ప్రజలలో సుముఖ భావం కలిగించడమే తన ధ్యేయమని అన్నారట.

ఆంధ్రప్రదేశ్‌లో ఒకే ఒక ఫ్యాక్టరీ



ది జ్యూపిటర్ రోలింగ్ షట్టర్స్‌అండ్ ఇంజనీరింగ్‌వర్క్స్
1/7/176 బాకారం హైదరాబాద్
ఫోన్ కిరాఫ్ 2828



LONG LIFE ELECTRICAL APPLIANCES

ఆటొమాటిక్ వాటర్ హీటర్
ఒక సంవత్సరం గ్యారంటీ ఇవ్వబడును
ఎమ్‌సన్ ఇంజనీరింగ్ కార్పొరేషన్
142, రాష్ట్రపతి రోడ్, సికింద రాబాద్.
ఫోన్: 6282.

ఒకే రుచికి, సువాసనకు
లంసా
చాకొలెట్ టీని
లాసా
స్పెషల్ టీని
ఎల్లప్పుడు
ఉపయోగించండి
చైనా నీలగిరి టీ
ఎంపోరియం
ముజంజాహామార్కె

దేశసౌభాగ్యయాత్ర: ప్రజల బాధ్యతలు

గురుతరమైనవని ప్రధాని నెహ్రూ వివరణ

పిలాని, ఫిబ్రవరి 12

"మన దేశాన్ని సౌభాగ్యవంతం చేయడానికి 40 కోట్ల ప్రజానీకం పవిత్ర యాత్ర సాగిస్తున్న"దని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అభివర్ణించారు

ప్రతి వ్యక్తి ఆడమగ, పిల్ల"పాప చేయిచేయి కలిపి గమ్యస్థానంవైపు పయనించాలని కూడా ఆయన న్నారు

శ్రీ నెహ్రూ నేడు బిర్లా విద్యా సంస్థ వజ్రోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఈ విధంగా అన్నారు

ప్రతి వ్యక్తికి తిండి, బట్ట ఇల్లు, విద్య తదితర వసతులను కల్పించాల్సిన గురుతర బాధ్యత మనముం టున్నది అందరి సహాయ సహకారాలతో మాత్రమే ఈ బాధ్యతను నిర్వర్తించడం సాధ్యం ఏ సమస్య తరిష్కారానికైనా ప్రభుత్వం ఒక మార్గాన్ని చూపడం మాత్రమే చేయగలదు. ఆ మార్గాన పయనించిలక్ష్యాన్ని సాధించడానికి ప్రజలందరు కట్టగా కృషి చెయ్యడం అవసరం" అని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు

"కణకణానికి మారుతున్న ప్రపంచంతోపాటు మనమూ మార్పుచెందాలి ప్రజలు తమ కులమతబేధాలను విస్మరించి మన సమాజానికి రూపకల్పనలుదిద్దడానికి కృషి చెయ్యా "లని శ్రీ నెహ్రూ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు

"గత శతాబ్దం కాలంనుంచీ ప్రపంచం శీఘ్రగతిని మార్పు చెందుతున్నది ఆ విరియంతయుగం నుండి నేడు మనం అణుయుగానికి అడుగు పెట్టాం. వచ్చే 10 20 సంవత్సరాలలో ఎటువంటి మార్పులు సంభవిస్తాయో కిడెవ్వరు. చెప్పలేరు మనం మన చరిత్ర నుండి గుణపాఠం నేర్చుకుని ప్రస్తుత ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా వర్తించాలి." అని ఆయన చెప్పారు

"సర్వ సమానత్వం సౌభ్రాతృత్వం, సౌభాగ్యమైనంతవరకు అందరికీ విద్యాదిరంగాలలో సమానావకాశాలను కల్పించడానికి ప్రయత్నిస్తున్నా" మని ప్రధాని వివరించారు. పరస్పర భావంతో మన మంతా కలుసుకోవాలని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు. యువకులంతా ధైర్యసాహసాలతో పెంపొందించు కోవాలని

[illegible] గ్రామీణ దేశం అనీ, [illegible] వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారనీ, ఆధునిక పద్ధతులతో ఉత్పత్తిని అధికంచేయటం అవసరమనీ వాలని ఉద్బోధించారు పశుసంపదాభివృద్ధి మీద అధికశ్రద్ధ పారిశ్రామిక రంగం ఉన్నదన్నారు రాజస్థాన్‌లో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ కార్యక్రమాన్ని ప్రస్తావించి, అది భారతదేశాన్నే కాకుండా, యావత్ప్రపంచాన్ని ఆకర్షించిందన్నారు.

మంత్రుల కారులో పొగ

ప్రమాదం లేని ప్రయాణం

కాకినాడ ఫిబ్రవరి 12

ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మొన్న ఇక్కడి నుంచి విశాఖపట్టణం వెళుతుండగా వారు ప్రయాణం చేస్తున్న కారులో నుంచి అకస్మాత్తుగా పొగ లేచింది వెంటనే డ్రైవరు కారు ఆపేశాడు మంత్రులిద్దరు కంగారుగా బైటకు ఉరికారు అయితే విపరీత సంఘటన లేమీ జరగకుండానే ప్రయాణం సుఖంగా సాగిపోయింది

పారిశ్రామికులు బోనస్సు కమిషన్‌తో సహకరించాలి

శ్రీ వాసవాడా విజ్ఞప్తి

అహమ్మదాబాదు ఫిబ్రవరి 12

బోనసుకమీషన్‌తో హృదయపూర్వకంగా సహకరించి, దేశంలో "పారిశ్రామిక ప్రశాంతతను సంరక్షించవలసినదిగా" భారతజాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వాసవాడా నిన్న పారిశ్రామిక నేతలకు విజ్ఞప్తిచేశారు.

పారిశ్రామిక వేత్తలు బోనసు కమిషన్‌తో సహకరించే "సత్సాంప్రదాయాన్ని" పాటిస్తారని తాను నమ్ముతున్నట్లు శ్రీ వాసవాడా ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

మంగళగిరి ఫిర్కా ఆయుర్వేద మండలి సభ

మంగళగిరి, ఫిబ్రవరి 12

"వైద్యులు ప్రజల ఆరోగ్యమును సంరక్షించుటకు చేయు చికిత్సా విధానములలో ఆయుర్వేద చికిత్సలకు గల ప్రత్యేకతను స్పష్టీకరించవలసిన వస్తుడే ప్రజా విశ్వాసము ప్రభుత్వ ఆధరణ లభ్యము కాగలదని" ఇటీవల జరిగిన మంగళగిరి ఫిర్కా ఆయుర్వేద మండలి ద్వితీయ వార్షిక సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ చెప్పారు

సభకు ఫిర్కాలోగల ఆయుర్వేద హోమియో వైద్యులు, దాదాపు నూరుమంది హాజరైనారు. కార్యదర్శి శ్రీ యం వి యస్ ఆర్. ఆచార్యులు నివేదిక చదివి, ప్రాంతీయ వైద్యావసరములు వివరించారు డా. జి. వి ఎ ఆచార్యులు సభను ప్రారంభిస్తూ "కోష్ఠాంగ నిర్మాణ, వ్యాపారములు, వ్యాధులు" అనే విషయముపై మహోపన్యాసము చేశారు.

గుంటూరు జిల్లా మండలి అధ్యక్షులు శ్రీ శిరిపురపు శేతుమాధవరావు మూలికల ప్రయోజనములు గురించి జిల్లామండలి కార్యదర్శి శ్రీ యం ఎ సుభాన్ కంటెడుట గల ద్రవ్యములతో ఆరోగ్యమును సంరక్షించు విధులు ఎరిగించారు.

శ్రీ కవిరాజమోహన్ తమ ఉపన్యాసంలో నిర్దుష్టమైన పద్ధతులు లేనినాడు, మనమెంత ఆందోళన పడినా నేలవిడిచి సాముచేయునట్లే అవుతుందని, మనం ప్రభుత్వాన్ని యేది కోరినా సంక్షేభావంతోనే కోరాలని ఎవరికివారే గొప్పవారమనుకొనే మనస్తత్వం మార్చుకోవాలని, స్వప్రయోజనముల కొరకు సంస్థను మలినము చేయరాదని చెబుతూ, నిరంతరం వైజ్ఞానిక సమావేశములు జరిపి అనుసరించవలసిన శాస్త్రీయ పద్ధతులపై కృషి చేయుట నేడు ఆయుర్వేదీయుల కర్తవ్యమని చెప్పారు

కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

సత్యవీడు తాలూకాలో మూడు కొత్త పంచాయతీలు

హైదరాబాదు, ఫిబ్రవరి 12

చిత్తూరు జిల్లాలోని సత్యవీడు తాలూకాలో అలిమేలు మంగపురం చిన్నపటు, కరాని గ్రామాలలో పంచాయతీ సంఘాలను సామాజిక స్వపరిపాలన ప్రాంతీయ ఇన్స్పెక్టరు ఏర్పాటు చేశారు.

హైదరాబాదు. ఫిబ్రవరి 12

ఉదయం 10 గంటలకు రాజా ప్రతాపగిర్జి కోఠీలో శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన ప్రాగూటూల్సు కార్మిక సంఘం సర్వ సభ్య సమావేశం జరుగుతుంది.

Printed by K R Pattabhiram. B A at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K R Nandagopal I.M.E.E for the Proprietors "Andhra Bhoomi" Editor P Nageshwara Rao.

టెహరాన్‌లో లాఠీల ప్రయోగం

==*==

హర్తాళ్ చేసేవారిని చెదరగొటడానికి

టెహరాన్, ఫిబ్రవరి 12

ఇరాన్‌లో ఇటీవల జరిగిన ఎన్నికలు సక్రమంగా నిర్వహింపబడలేదని ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆందోళన చేయగా ప్రభుత్వం విద్యాలయాలను వారంరోజులపాటు మూయించివేసింది.

ఇందుకు నిరసనగా విద్యార్థులు, వర్తకులు నేడు హర్తాళ్ చేస్తూండగా పోలీసులు కొరడాలవంటి లాఠీలు ప్రయోగించి దళాలను చెదరగొట్టారు.

ఇప్పటికి ప్రకటితమైన ఎన్నికల ఫలితాలను బట్టి "ది మెజ్లీయంగ్" (జాతీయ) పక్షానికి 64 "మార్డమ్" (ప్రజాపక్షం) పార్టికి 57, స్వతంత్రులకు 28 స్థానాలు వచ్చాయి ఇంకా 51 ఫలితాలు తెలియాలి.

కొత్త మజ్లిస్ (పార్లమెంటు) వచ్చే వారం ఎన్నికల స్వీకరణ చేస్తుంది

క్రీడాభూమి

పాకిస్థాన్ ఫాలో-ఆన్

:(o):

ముస్తాక్ మహమ్మద్ సెంచరీ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 12

భారత-పాకిస్థాన్ క్రికెట్ జట్లకు ఇక్కడ జరుగుతున్న చివరి క్రికెట్ టెస్టు పోటీలో నేడు ఆటముగిసే సమయానికి రెండవ ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్టు గూడా నష్టపడకుండా 57పరుగులు చెయ్యగలిగారు అంతకు క్రితం పాకిస్థాన్ మొదటి ఇన్నింగ్స్‌లో 286 పరుగులకు అంతా అవుటయ్యారు అందువల్ల ఫాలోఆన్ జేసి రెండవ ఇన్నింగ్సు ప్రారంభించాల్సొచ్చింది పాలో ఆన్ తప్పించుకోవాలంటే 314 పరుగులు చెయ్యాలి అంటే 28 పరుగులు మాత్రమే ఎక్కువయ్యాయన్నమాట ముస్తాక్ మహమ్మద్ ఎంతో ప్రతిభావంతంగా ఆడి సెంచరీ (101) సాధించినప్పటికి ఫాలో-ఆనే తప్పలేదు పాకిస్థాన్ 10 వికెట్లలోను 5 వికెట్లను (64 పరుగులకు) మద్రాసు ఆటగాడు విపి కుమార్ నష్టపరిచాడు. రమాకాంత్ దేశాయ్ నాలుగు వికెట్లను (102 పరుగులకు) నష్టపరిచాడు.

పాకిస్థాన్ రెండవ ఇన్నింగ్సులో భారత ఆటగాళ్ళు మొదట చేసినంత ప్రతిభావంతంగా ఫీల్డింగు చెయ్యలేదు కనీసం నాలుగు సార్లయినా హనీప్ ఇంతియాజ్‌ల బంతులను పట్టుకునే "ఛాన్సు" లొచ్చినా మన వాళ్ళు వాటిని సద్వినియోగం చేసుకోలేక పొయ్యారు.

స్కోరు వివరాలు:-

భారత జట్టు మొదటి ఇన్నింగ్సు 463 పరుగులు.

పాకిస్థాన్ మొదటి ఇన్నింగ్సు 286

రెండవ ఇన్నింగ్స్- 57 (వికెట్ నష్టం లేకుండా)

ఏలూరు క్లబ్‌లో టెన్నిస్ పోటీలు

ఏలూరు, ఫిబ్రవరి 12

స్థానిక క్లబ్‌లోఏలూరు ఇంటర్ క్లబ్ టెన్నిస్ టోర్నమెంటిస్ సింగిల్స్ పోటీలో శ్రీ మోతే కృష్ణాం-పుగారి కుమారుడు శ్రీ రమేశ్ గెలుపొందారు శ్రీ డాక్టర్ శేషగిరిరావుగారు రన్నర్స్‌గా వచ్చారు

జిల్లా టెన్నిస్ టోర్నమెంట్స్ అఫీషియల్ క్లబ్‌లో నిర్వహించ బడ్డాయ్ శ్రీ రమేశ్ గెలుపొందారు. శ్రీ వర్రనిడి కృష్ణమూర్తి రన్నర్‌గా విజయం పొందారు డబుల్ టెన్నిస్ పోటీల్లో శ్రీరమేశ్ శ్రీ హరిగార్లు (ఏలూరు క్లబ్) విన్నర్స్ గానూ శ్రీ యుతులు కృష్ణమూర్తి డాక్టర్ శేషగిరిరావుగార్లు రన్నర్స్ గానూ, వచ్చారు ఈ ఆట పోటీల్లో కళాశాలలు, క్లబ్‌లు వివిధ సంఘాలకు చెందినవారు పాల్గొన్నారు అనేక మంది వీటిని అత్యంత ఆసక్తితో తిలకించారు. కలెక్టర్ శ్రీ సర్దార్ ఖాన్ సభకు అధ్యక్షత వహించారు శ్రీ యమ్ రామమూర్తిగారు బహుమతులు పంచి పెట్టారు. ఈ సందర్భంలో పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సల్దానా మాట్లాడారు.

(స్వ లి)

ఆర్. క్రిష్ణన్‌కు మూడవసారి చాంపియన్ షిప్

నైఋతి భారత పురుషుల సింగిల్స్ పోటీలలో

త్రివేంద్రం, ఫిబ్రవరి 12

ఆర్ క్రిష్ణన్ నేడు ఫెర్నాండెజ్‌ను 6 4 6-4, 6-2 పాయింట్ల తేడాతో ఓడించి వరుసగా మూడవ సారి నైఋతి భారత పురుషుల సింగిల్, టెన్నిస్ చాంపియన్ షిప్ పతాకాన్ని గెలుచుకొన్నారు

కుమారి హెల్లియర్ 6-2, 6-1 పాయింట్లతేడాతో కుమారి అప్పయ్యను ఓడించి స్త్రీల సింగిల్స్ పతాకాన్ని గెలుచుకొన్నది

జూనియర్ పురుషుల సింగిల్స్‌లో శ్రీ రాబిన్ 6-0, 7-5 పాయింట్ల తేడాతో భాస్కర్‌ను ఓడించారు

రెవిన్యూ మంత్రి శ్రీ చంద్రశేఖరన్ విజేతలకు బహుమతులను పంచి పెట్టారు.

ఢిల్లీ క్రికెట్ టెస్ట్

పాకిస్థాన్ రెండవ ఇన్నింగ్సు ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

భారత-పాకిస్థాన్ అఖరు క్రికెట్ టెస్ట్ పోటీలో, నేడు ఆటముగిసేసరికి పాకిస్థాన్ జట్టు 2 వ ఇన్నింగ్సులో 57 పరుగులు చేసింది. ఒక వికెట్టు కూడా నష్టం కాలేదు

పాకిస్థాన్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 286 పరుగులు చేసి అందరూ అవుట్ అయ్యారు.

ఇండియా మొదటి ఇన్నింగ్సు 463

ఆంధ్ర ప్రాదేశిక హిందీ అకాడమీ

హైదరాబాదు, ఫిబ్రవరి 11

"ఆంధ్ర ప్రాదేశిక్ హిందీ అకాడమీ" అనే పేర నగరంలో మరో హిందీ సాహిత్య సంస తలెత్తింది. దీని కార్యాలయం బేగంబజారులో 14-4-35 నెంబరు ఇంటిలో ఉంటుంది. హిందీ కవి శ్రీ చకోర్ దీనికి సమావేశ కర్తగా ఉంటారు.

వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలలోని అన్ని పంచాయితీ సమితులలో పనిచేస్తున్న పరిశ్రమల విస్తరణాధికార్ల సమావేశం ఫిబ్రవరి 13, 14 తేదీలలో వరంగల్లులో జరుగుతుంది

గోపన్నపాలెంలో "రోటరీ వైద్యశాల"

:(o):

శ్రీ బాపనీడుచే ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమివి లేకరి)

ఏలూరు, ఫిబ్రవరి 12

మొన్న 6వ తేదీన ఇక్కడకు 3 మైళ్ళ దూరంలో వున్న గోపన్నపాలెంలో రోటరీ క్లబ్ నిర్వహించే వైద్యశాలను జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపనీడుగారు ప్రారంభోత్సవం చేశారు.

రోటరీ క్లబ్ వారు ఆన్ని ఇచ్చులు భరిస్తారు. ఇందుకు వారంలో రెండు రోజులు తమ అమూల్య కాలాన్ని వినియోగించడానికి, ఇంజక్షనులు మందులు ఇవ్వడానికి తమ సిద్ధంగా వున్నమని శ్రీయుతులు డాక్టర్ రాజశిబ్‌రామ్, డాక్టర్ మృత్యుంజయరావుగార్లు ప్రకటించారు. దీనిని నిర్మాణానికి తాము పూర్తిగా సహకరించగలమని పంచాయతీకోర్టు అధ్యక్షులు వాగ్దానం చేశారు. శ్రీ బాపనీడు కుమారి మోతే నేదకుమారిగారు కూడా తాము చేయగల్గినంత చేయగలమన్నారు. రోటరీ ఉద్యమం గురించి అధ్యక్షులు శ్రీ శివకుమార్ ఖాన్ గారు వివరీకరించారు, శ్రీ చింతామణిగారు చక్కటి ఏర్పాట్లు చేసి, ఉత్సవాన్ని జయప్రదంగా ముగిసేటట్లు చేశారు శ్రీ గోపాలకృష్ణ వందన సమర్పణ చేశారు.

చుండూరు మధుసూదనరావుకు సన్మానం

నువలివసుస్థం, ఫిబ్రవరి 12

"సన్యకళావని" కార్య నిర్వాహక సభ్యులు ఈ నెల 8 న శ్రీ విరియాల వంశీకుడు రావు అధ్యక్షతను సమావేశమై ప్రముఖ అవధానులు కళాకారుడు, మధురగాయకుడు. నటకుడు అయిన శ్రీ చుండూరు మధుసూదనరావును, ఈనాటి పద్యనిధానం జయగడుస్తు కవిరత్నేశ్వర పండిత బిరుదులతో సన్మానించాలని తీర్మానించారు.

ఫిర్కా పాలక సంఘ అధ్యక్షులు శ్రీ సన్నాల వెంకటాపాలరావు, శ్రీయుతులు నాయుడు నాగేశ్వరరావు, జి. కీతారామశాస్త్రి. అధ్యక్షత కొటేశ్వరరావు, విస్సంకోట వెంకటేశ్వరరావు, గజ్జల వెంకట వీరరాఘవస్వామి, మహమ్మద్ అబ్దుల్లాఖాన్‌లతో అధ్యాపకసంఘాన్ని కూడా ఏర్పాటు చేశారు.

ఓరుగల్లు శిల్ప సంపద

తృతీయ ప్రణాళికలో అధిక ప్రాధాన్యం వహించనున్నట్లు వెల్లడి

వరంగల్, ఫిబ్రవరి 11

భారత ప్రభుత్వ శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల కేంద్ర ఉపమంత్రి డాక్టర్ మన్‌మోహన్‌దాస్ ఈ నెల 7 న ఇక్కడకు వచ్చారు విశాఖపట్నంలోని కేంద్ర పురావస్తు శాఖ ఇన్‌చార్జి సూపరింటెండెంటు శ్రీ కే రామమూర్తి ఆయనతో ఉన్నారు వేయిస్తంభాల దేవాలయం, ఓరుగల్లు కోట, పాలంపేటలోని రామప్ప దేవాలయం మొదలగు అనేక చారిత్రక ప్రదేశాలను ఆయన తిలకించారు

జిల్లా కలెక్టరు శ్రీ మొహసిన్‌బేగ్ పబ్బీర్, పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు శ్రీ ఎస్ దేవేందర్ ఇతర అధికార అనధికారులు వరంగల్ డాక్ బంగళాలో కేంద్ర ఉపమంత్రికి స్వాగతం చెప్పారు.

జాతీయ పురావస్తువులను బహిర్గతం చేయడానికి కేంద్ర పురావస్తు శాఖ ఆంధ్ర ప్రదేశ్‌లోని గ్రామగ్రామాన పరిశీలనలు జరుపబోతున్నట్లు ఆంధ్రభూమి ప్రతినిధి జరిపిన ఇంటర్వ్యూలో శ్రీ మన్‌మోహన్‌దాస్ తెలియజేశారు. ఇంతవరకు తెలంగాణాలోని మెదక్ జిల్లాలోను, ఆంధ్ర ప్రాంతంలోని కర్నూలు జిల్లాలోను ఈ పరిశీలన పని పూర్తి అయిందని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికలో పురావస్తుత్వకాల విషయంలో వరంగల్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబోతున్నట్లు కూడా శ్రీ మన్‌మోహన్‌దాస్ తెలియజేశారు శిల్పాలు, రాతి చెక్కడాలను రసాయనికంగా భద్రపరిచే కార్యక్రమం కూడా తృతీయ ప్రణాళికలో ఉండ్నని ఆయన అన్నారు.

కార్మికులకు ఉచిత న్యాయ సలహా

:(o):

కార్మిక మంత్రి వినతి

సామర్లకోట, ఫిబ్రవరి 12

ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి స్థానిక గ్రామసేవా సంఘం ఈ నెల 9 న, తిలక్ చౌక్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ "ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇచ్చిందనీ, త్వరలోనే హైదరాబాదులో కార్మిక సంక్షేమ సదస్సును కూడా ఏర్పాటు చేస్తోందని, ఈ సదస్సులో కార్మికులు, ప్రభుత్వ కార్మికోద్యోగులు పాల్గొని కార్మిక సమస్యలపై కూలంకషంగా చర్చలు చేస్తారని అన్నారు.

జిల్లా, జాతీయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ ముత్తూరి సోమసుందరం ఈ సభకు అధ్యక్షత వహించి కార్మిక న్యాయస్థానాలు, ఇచ్చిన తీర్పులను యజమానులు అమలు పరచక, సుప్రీం కోర్టులో "రిట్" దరఖాస్తులు పెట్టి, కార్మికులకు అన్యాయం కలిగిస్తున్నారని కార్మికులపక్షంలో పోరాడటానికి ఉచితంగా న్యాయవాదులను ప్రభుత్వం నియమించాలని అభ్యర్థించారు.

వేములవాడ యాత్రీకులకు బస్సు రవాణా సౌకర్యాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 11

వేములవాడలో మహాశివరాత్రి నాడు జరుగుతున్న జాతరకు వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం కామారెడ్డి. కరీంనగరం. జగిత్యాల, సిరిసిల్లల నుండి ప్రత్యేక బస్సు నడుపాయాలను రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషనువారు చేశారు.

భూమిలేని పేద రైతులకు బంజరు భూములు

:(o):

జిల్లా స్వతంత్ర పార్టీ తీర్మానం

విజయవాడ, ఫిబ్రవరి 12

కృష్ణా జిల్లా స్వతంత్ర పార్టీ కార్యాలయంలో యీ నెల 7న జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశం డాక్టరు గుళ్లిపల్లి గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది.

జిల్లాలో జరిగిన శౌర్యకలాపాలను సమీక్ష చేసిన తరువాత, జిల్లా పార్టీ మహాసభను మార్చి చివరివారంలో కంకపాడులో జరుపటానికి తీర్మానించారు.

కంకపాడులో ఏప్రిల్ నెలలో జిల్లా రాజకీయ పాఠశాలను కూడా నడపటానికి నిర్ణయించి, శ్రీ దండమాడి దశరథ రామయ్యను కన్వీనరుగా ఒక ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు.

జిల్లాలోని బంజరు భూములను భూములులేని పేదలకిచ్చి పట్టాలిప్పించి, అవసరమైన ధన సహాయం చేయాలని జిల్లా కలెక్టరును కోరుతూ మరో తీర్మానం చేశారు

నూజివీడు తాలూకాలో ముక్కొల్లపాడు, ముసునూరు మొదలగు గ్రామాలలో సెటిల్‌మెంటు వారిచే రెవిన్యూ బంజరుగా నమోదు చేయబడిన భూములలో వున్న నిరుపేదలపై అటవీ శాఖవారు అనవసరంగా కేసులు బనాయించటాన్ని నివసించి, వాటినన్నిటినీ ఉపసంహరించుకోవసినదిగా ప్రభుత్వానికి కోరారు.

యీ సమావేశానికి డాక్టరు యస్. శ్రీరాములు, శ్రీ దండమూడి దశరథ రామయ్య, శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య. శ్రీ దమ్మపాటి వెంకటేశ్వర్రావు, శ్రీ చిల్లర నారాయణ, శ్రీ సుంకర సత్యనారాయణ, శ్రీ చెరుకూరి హరినారాయణ, శ్రీ గౌతు లచ్చన్న మున్నగువారు హాజరైనారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వేచ్ఛ

బలిచక్రవర్తి వామనుడి కిచ్చిన దానం వంటిదని ఆచార్య రంగా విమర్శ

చీరాల, ఫిబ్రవరి 12

ఒకవైపున వ్యక్తి స్వాతంత్ర్యాన్ని హరించివేస్తూ, యీ దేశంలో అంతా స్వతంత్రంగా ఉన్నారని చెప్పటం వామనుడికినూపాదుగులదానం మాదిరిగా ఉందని ఆచార్యరంగా ఇటీవల స్వతంత్రపార్టీ ఏర్పాటు జేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఓపెస్‌హౌస్ థియేటరులో జరిగిన యీ సభకు శ్రీ తాటికొండ రామలింగయ్యగుప్త అధ్యక్షత వహించారు శ్రీ పమ్ములపాటి కోటేశ్వరరావు కూడా ప్రసంగించారు.

ఆచార్యరంగా ప్రసంగిస్తూ కంట్రోళ్లు అనర్థ దాయకమనీ, కంట్రోళ్లు రద్దయితేనేగాని, సరసమైన ధరలకు మేలురకం నూలు లభ్యం కాదనీ అన్నారు.

తంతి తపాలాశాఖ సిబ్బంది

నాయకుని నిరాహారదీక్ష

విజయవాడ, ఫిబ్రవరి 12

పార్లమెంటు శీతకాల సమావేశంలో హోంమంత్రి, రహదార్ల మంత్రికూడా 1960 జులై సమ్మెలో పాల్గొన్నవారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోడంకాని, కక్షతో ప్రవర్తించడంకాని జరగదని హామీ ఇచ్చినా, ఇంకా దేశం మొత్తంమీద ఒక వంద మందిని పనిలోకి తీసుకోలేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో 17 మందిని నేటి వరకు ఉద్యోగాలలో చేర్చుకోలేదు.

తంతి తపాలాశాఖ సిబ్బంది సంఘం ఎన్నిసార్లు ప్రయత్నించినా ప్రభుత్వం యీ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ప్రభుత్వ దృష్టిని, ప్రజల దృష్టిని యీ సమస్యపై మళ్ళించేందుకు తంతి తపాలా సిబ్బంది నామాఖ్య ప్రముఖ నాయకులలో ఒకరైనా శ్రీ ఓంప్రకాష్ గుప్త మార్చి 7 నుంచి నిరాహారదీక్ష సాగించడానికి నిశ్చయించుకొన్నారు. (స్వ.వి.)

ప్రాథమిక పాఠశాలలకు దూరశ్రవణ యంత్రాలు

కాకినాడ, ఫిబ్రవరి 12

దృశ్యవిద్య పథకంక్రింద ఇక్కడ 5 ప్రాథమిక పాఠశాలలకు దూరశ్రవణ యంత్రాలను అమర్చారు. రామకృష్ణరావుపేట ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మొదటి దూరశ్రవణ యంత్రానికి పురవాలక సంఘ సభ్యుడు శ్రీ కె. నరసింహారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ డి. వి. చలపతిరావు సభకధ్యక్షత వహించారు.

పురపాలక సంఘసభ్యులు శ్రీయుతులు సి వి. సుబ్బయ్యచౌదరి, యన్. తాతబ్బాయిరెడ్డి, బి. హెచ్. సత్యనారాయణ, అసిస్టెంటు రేడియో ఇంజనీరు శ్రీ సి. హెచ్. సూర్యనారాయణమూర్తి, బ్యాడ్ కాస్టింగ్ సూపర్‌వైజరు శ్రీ ఎ. యస్. శాస్త్రి ప్రసంగించారు.

శ్రీ వి. రమణమూర్తి వందన సమర్పణ చేశారు.

నేడే చూడండి!
ఎ. వి. ఎమ్. వారి
బిందియా
ప్రభాత్ అలంకార్
హైదరాబాద్ సికిందరాబాద్
శివరాత్రి సందర్భంగా నేడు 4 ఆటలు
గం. 2-45,6-15,9-30,అర్ధరాత్రి10-0

నేడే చూడండి!
వర్బత్ ఫిలిమ్స్‌వారి
ఏక్ ఫూల్ చార్ కాంటే

సంగీతం : శంకర్ జైకిషన్
సునీల్‌దత్, సహీదారహ్మాన్, జానీవాకర్, డేవిడ్, రషీద్ ధుమల్
లిబర్టీ ప్రకాష్
బషీర్‌బాగ్ మంగళ్‌హాట్
నేడు శివరాత్రి సందర్భంగా 5ఆటలు
12-30,3-30 6-30,9-30,రాత్రి12-30
ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగు ప్రదర్శన కాలంలో
తరువాత మార్పు :
ప్యారడైజ్-సికిందరాబాద్
-బాలాజీ పిక్చర్స్ రిలీజ్-

10 వ సంయుక్తవారం!
అన్నపూర్ణా వారి
వెలుగు నీడలు

నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు, జగ్గయ్య, రేలంగి, గిరిజ
దీపక్ ప్యారడైజ్ శ్రీనివాస్
హైదరాబాద్ సికిందరాబాద్ వరంగల్
నేడు శివరాత్రికి 4 ఆటలు : 2-15, 6-00, 9-30 రాత్రి 1-00
రేపు 2 ఆటలు : 6-30, 9-30
— నవయుగ రిలీజ్ —

4 వ దిగ్విజయ సంయుక్త వారం!
బొంబాయి, జైపూర్, బరోడా, కొల్హాపూర్, మైసూరు, ఢిల్లీ, లక్నోలవంటి ముఖ్యనగరాలలో నూతన రికార్డును నెలకొల్పుతున్న చిత్రం.
పంచదీప్ చిత్ర వారి
ఆంచల్
అశోకకుమార్, నిరూపరాయ్, నందా, లలితాపవార్, ఓంప్రకాశ్.
నిర్మాత, దర్శకుడు వసంత్‌జోగ్లేకర్
సంగీతం సి. రామచంద్ర
రాయల్-హైదరాబాద్ మనోహర్-సికిందరాబాద్
నేడు రెండు థియేటర్లలో 4 ఆటలు: 3-30,6-30,9-30, రాత్రి1-00.
విజయటాకీస్-లాతూర్
— మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్

అగ్నిమాపకశకటాల ఊరేగింపు

హైదరాబాదు, ఫిబ్రవరి 11

రాష్ట్రంలో జరుగుతున్న అగ్నినిరోధక వారోత్సవాల సందర్భంలో ఈవేళ అగ్ని మాపకదళ శకటాల ఊరేగింపు ఒకటి హైదరాబాదు నగర వీధులలో వైభవోపేతంగా జరిగింది

ప్రధాన వీధులన్నిటిని అల్లాడ పరుస్తూ ఈ ఊరేగింపు పతేమైదానం దగ్గరఉన్న పోలీసు కంట్రోలురూం దగ్గరకు చేరింది. అక్కడొక సమావేశం జరిగింది

ఈ సమావేశంలో అదనపు పోలీసు ఇనస్పెక్టరు జనరలు అగ్నిమాపక దళం డైరెక్టరు, శ్రీ శివకుమార్‌లాల్, అదనపు డైరెక్టరు శ్రీ నయీద్‌హసన్, పోలీసు కమిషనరు శ్రీ ఎ కే కె నంబియార్, నగర పోలీసు కమిషనరు శ్రీ బి ఎస్. కళ్యాణరావు, ప్రాంతీయ అగ్ని మాపకాధికారి శ్రీ కె కిషన్‌లాల్ తదితర పోలీసు అగ్నిమాపక శాఖల అధికార్లు అగ్ని నిరోధకసమితి సైనిక సభ్యులు పాల్గొన్నారు

శకటాలను అత్యంత అందంగా అలంకరించినందుకు సైనిక మోటారు డిపో వారికి ప్రథమ బహుమతి లభించింది మేజర్ హెచ్ ఎస్ దీక్షిత్ కాప్టెన్ బి ఎల్ డ్యాపన్‌లు సైనిక దళానికి ప్రాతినిధ్యం వహించారు

దారుస్సలాం అగ్నిమాపక కేంద్రానికి ద్వితీయ బహుమతి లభించింది.

అగ్ని నిరోధక వారోత్సవం సందర్భంలో బంట నగరాలలో అగ్నిని అర్పే ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఇంతవరకు ఇలాంటి ప్రదర్శనలు ప్యాలెస్‌టాకీసు. ఖిల్లారాబాదులోని రోడ్డురావాణా కార్పొరేషను కార్యాలయం సికిందరాబాదు రైల్వేస్టేషనులలో జరిగాయి

రేపటితో ఈ వారోత్సవాలు సమాప్తమౌతాయి.

బ్రిటిష్ కామరూన్సులో జనవాక్య సేకరణ

స్త్రీలు అధికంగా పాల్గొంటున్నవయ్యిం

బువా, దక్షిణ కేమరూన్స్, ఫిబ్రవరి 12

బ్రిటిష్ కామరూన్స్ నైగీరియాలో చేరాలా లేక ఫ్రెంచి మట్లాడె స్వతంత్రకామరూన్స్ రిపబ్లిక్‌గా ఉండలా అనేవిశాయాన్ని నిర్ణయించేందుకు నిన్న బ్రిటిష్ కామరూన్స్ అంతటా జనవాక్య సేకరణ జరిగింది.

ఐక్యరాజ్య సమితి అజమాయిషీలో బ్రిటన్ యీఎన్నికలను నిర్వహించింది.

దక్షిణ